# తెలంగాణ ముచ్చట్లు

TELANGANA MUCHATLU

అనునిత్యం ప్రజల పక్షం

TELTEL12273

ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

తెలుగు దిన పత్రిక

వరంగల్ | సంపుటి:2 | సంచిక:300 | మంగళవారం | 01.04.2025 | పేజీలు:08 | వెల:5 | www.telanganamuchatlu.in



విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలవడుతున్న

తెలంగాణ ముచ్చట్లు దిన పత్రికలో

పనిచేయుటకు జిల్లా బ్యూరో , స్టాఫ్ రిపోర్టర్లు,
నియోజకవర్గ ఆర్.సి.లు, మండల స్థాయి రిపోర్టర్లుగా
పనిచేయుటకు ఆసక్తి, ఉత్సాహం కలిగిన
యువతి యువకులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

9493669669, 9391230209


## నెమళ్లు సాయం కోరుతున్నాయ్



- బుల్డోజర్లు, జేసీబీలు చూసి భయపడ్తున్నాయి
- కంచ గచ్చిబౌలి భూములపై కేటీఆర్ కామెంట్లు
- హెచ్‌సీయూ సమీపంలో 400 ఎకరాలు

2లో..

- పచ్చదనాన్ని కాంగ్రెస్ నాశనం చేస్తున్నదని ఫైర్

## రాష్ట్రానికి వాన్‌గార్డ్



- దేశంలోనే తొలిసారిగా హైదరాబాద్‌లో జీసీసీ
- ఏఐ, డేటా ఎనాలసిస్, మొబైల్ టెక్నాలజీ సెంటర్ ఏర్పాటు
- ఈ ఏడాది చివరినాటికి ప్రారంభం
- నాలుగేళ్లలో 2,300 ఉద్యోగావకాశాలు
- వాన్‌గార్డ్ ప్రపంచంలో పేరొందిన పెట్టుబడి సంస్థ
- ప్రపంచవ్యాప్తంగా సుమారు 10 ట్రిలియన్ డాలర్ల విలువైన ఆస్తులు
- 'ఇన్నోవేషన్ హబ్'గా పనిచేయనున్న వాన్‌గార్డ్

3లో..

హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు

ప్రపంచంలోని అత్యంత ప్రతిష్ఠాత్మక సంస్థల్లో ఒకటైన వాన్‌గార్డ్ కంపెనీ హైదరాబాద్‌లో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్(జీసీసీ)ను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. మన దేశంలో 'వాన్‌గార్డ్' నెలకొల్పే తొలి జీసీసీ ఇదే కావడం విశేషం. ఈ మేరకు కంపెనీ ప్రతినిధి బృందం సోమవారం ఉదయం జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో భేటీ అయింది. వాన్‌గార్డ్ సీఈవో సలీం రాంజీ, ఐటీ డివిజన్ సీఐవో, ఎండీ నితిన్ టాండన్, చీఫ్ హెచ్ఆర్ ఆఫీసర్ జాన్ కౌచర్, జీసీసీ-వాన్‌గార్డ్ ఇండియా హెడ్ వెంకటేష్ నటరాజన్ నేతృత్వంలో కంపెనీ ప్రతినిధి బృందం ఈ చర్చల్లో పాల్గొంది. ముఖ్యమంత్రితో పాటు సీఎస్ ఎ.శాంతికుమారి, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి, టీజీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన చర్చల అనంతరం హైదరాబాద్‌లో ఈ ఏడాది చివరినాటికి జీసీసీ కార్యాలయం ఏర్పాటు నిర్ణయాన్ని ఆ సంస్థ ప్రకటించింది. రాబోయే నాలుగేళ్లలో 2,300 మంది ఉద్యోగులను నియమించుకోవాలని లక్ష్యంగా నిర్ణయించింది. వాన్‌గార్డ్ ప్రపంచంలో పేరొందిన పెట్టుబడి సంస్థ. ప్రపంచవ్యాప్తంగా సుమారు 10 ట్రిలియన్ డాలర్ల విలువైన ఆస్తులను ఈ కంపెనీ నిర్వహిస్తోంది.

## కొన్ని శక్తులు రెచ్చగొట్టే గొడ్తున్నాయ్



- అందరూ ఓపికగా ఉండాలి
- రంజాన్ వేడుకల్లో మాజీ మంత్రి హరీశ్
- అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి కృషి చేయాలి
- పదేండ్లు హిందువుల ప్రగతికి ఎంతో చేశాం
- మైనార్టీల అభ్యున్నతికి అంతే పాటుపడాలి

2లో..

## రాష్ట్రంలో గ్రీన్ మర్డర్ అదే గొడ్డలి.. కొత్త చేతులు..

- కేంద్ర మంత్రి బండి ట్వీట్
- బీఆర్ఎస్ విధానాలే కొనసాగిస్తున్నారు
- కంచ గచ్చిబౌలి భూముల వేలం ఆపాలి
- 20వేల కోట్లు రాబట్టుకునే ఆలోచనలో ప్రభుత్వం
- 400 ఎకరాలు వేలం వేసేందుకు నిర్ణయం

2లో..

హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు

రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం కంచ గచ్చిబౌలిలో 400 ఎకరాలను వేలం వేయాలని సర్కార్ నిర్ణయించిన సంగతి తెలిసిందే. తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ(టీజీఐఐసీ) ద్వారా 400 ఎకరాలను వేలం వేసి 20 వేల కోట్లు సమకూర్చుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది.

## 400 ఎకరాల భూమి ప్రభుత్వానిదే

- హెచ్‌సీయూ ఆందోళనలపై టీజీఐఐసీ క్లారిటీ
- కోర్టులో న్యాయ పోరాటం జరిగింది
- ఆ తర్వాతే ప్రభుత్వం భూమి దక్కించుకున్నది
- హెచ్‌సీయూకు భూమి లేదు
- స్పష్టం చేసిన టీజీఐఐసీ అధికారులు

3లో..



హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఉద్రిక్తత నెలకొంది. హెచ్.సి.యు విద్యార్థుల ఆందోళన నేపథ్యంలో పోలీసులు భారీ భద్రత ఏర్పాటు చేశారు. వర్సిటీ భూములు చదును చేయడాన్ని ఆపాలంటూ విద్యార్థులు ఆందోళన చేస్తున్నారు. దీంతో యూనివర్సిటీ మెయిన్ గేట్ వద్ద, లోపన భారీగా పోలీసులను మోహరించారు. బయట వారిని వర్సిటీలోకి అనుమతించడంలేదు.

## వేగంగా కొనసాగుతున్న పునరుద్ధరణ పనులు

- ఎస్ఎల్‌బీసీ టన్నెల్ వద్ద కన్వేయర్ బెల్ట్ పునరుద్ధరణ
- ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి పర్యవేక్షణ

3లో..



## రాష్ట్రానికి వర్ష సూచన

- వాతావరణశాఖ చల్లని కబురు
- మూడో తేదీ వరకు వర్షా లుపడే చాన్స్
- తేలికపాటి నుంచి మోస్తరు వానలు
- 4వ తేదీ నాటికి వర్ష ప్రభావం తగ్గే చాన్స్
- 2, 3వ తేదీల్లో టెంపరేచర్లు తక్కువగా నమోదయ్యే అవకాశం

2లో..

హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు

మండుతున్న ఎండలు, ఉక్కపోత వాతావరణం నేపథ్యంలో వాతావరణశాఖ చల్లని కబురు చెప్పింది. భూ ఉపరితలం వేడెక్కడంతో పలు తెలంగాణ జిల్లాల్లో వర్షా లు కురిసే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి మూడో తేదీ వరకు తేలికపాటి నుంచి మోస్తరు వర్షా లు పడే వీలుందని తెలిపింది.

## ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్

- వరంగల్ మహిళా మావోయిస్టు మృతి
- బస్తర్ ప్రాంతంలో సోమవారం ఫైరింగ్
- మృతి చెందిన మహిళ రేణుకగా గుర్తింపు
- మృతురాలి తలపై రూ.25 లక్షల రివార్డు

2లో..

వరంగల్, తెలంగాణ ముచ్చట్లు

ఛత్తీస్‌గఢ్ అడవుల్లో మరోసారి ఎన్‌కౌంటర్ జరిగింది. బస్తర్ ప్రాంతంలో సోమవారం భద్రతా సిబ్బంది, మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో ఓ మహిళా మావోయిస్టు మృతి చెందింది. ఆమెను వరంగల్ వాసి రేణుకగా గుర్తించారు. మృతురాలి తలపై రూ.25 లక్షల రివార్డు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు.



## ఔటర్‌పై బాదుడే బాదుడు

- నేటి నుంచి అమల్లోకి కొత్త చార్జీలు
- వాహనాల ఆధారంగా చార్జీలు వసూలు
- కారు, జీప్, వ్యాన్‌లకు కిలోమీటర్‌కు 10 పైసలు
- మినీ బస్, ఎల్‌సీవీలకు కిలో మీటర్‌కు 20 పైసలు
- బస్సు, 2 యాక్సిల్ బస్సులకు రూ.6.69
- అసహనం వ్యక్తం చేస్తున్న వాహదారులు

హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు

హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డుపై టోల్ ఛార్జీలు పెరగనున్నాయి. ఏప్రిల్ 1వ తేదీ నుంచి కొత్త టోల్ ధరలు అమల్లోకి రానున్నాయి. కారు, జీప్, వ్యాన్‌లకు కిలోమీటర్‌కు 10 పైసలు, మినీ బస్, ఎల్‌సీవీలకు కిలో మీటర్‌కు 20 పైసలు, బస్సు, 2 యాక్సిల్ బస్సులకు రూ.6.69 నుంచి రూ.7కి పెంచారు. భారీ వాహనాలకు కిలోమీటరుకు రూ.15.09నుంచి రూ.15.78కి పెరిగింది. ఈ ఛార్జీల పెంపుపై వాహనదారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

2లో..



# కొన్ని శక్తులు రెచ్చగొట్టే గొడ్తున్నాయ్

**సిద్దిపేట, తెలంగాణ ముచ్చట్లు**

అన్ని వర్గాల ప్రజలు పైకి వచ్చేలా ప్రభుత్వాలు కృషి చేయాల్సిన అవసరం ఉన్నదని బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు అన్నారు. కేసీఆర్ గత పదేండ్లలో హిందువుల అభ్యున్నతి కోసం ఏవిధంగా పాటుపడ్డారో.. అలాగే మైనారిటీల అభ్యున్నతి కోసం కూడా అంతే పాటుపడ్డారని తెలిపారు. సిద్దిపేటలో నిర్వహించిన రంజాన్ వేడుకల్లో హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం హరీశ్‌రావు మాట్లాడుతూ.. రంజాన్ పండుగను హిందూ, ముస్లిం అనే భేదాభిప్రాయాలు లేకుండా చేసుకోవాలని సూచించారు. నిన్న ఉగాది పండుగ రోజు ముస్లింలు హిందువుల ఇండ్లలోకి వచ్చి బక్షాలు తిని.. ఉగాది శుభాకాంక్షలు తెలిపారని అన్నారు. ఈరోజు రంజాన్ పండుగ సందర్భంగా హిందువులు ముస్లిం సోదరులను అలయ్ బలాయ్ చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్నారని పేర్కొన్నారు. ఎన్నో ఏండ్ల నుంచి మన దేశం, రాష్ట్రం మతాలకతీతంగా సోదర భావంతో ఒకరి పండుగల్ని ఒకరు.. ఒకరి సంప్రదాయాన్ని మరొకరు గౌరవిస్తూ ఎంతో సఖ్యతతో జీవిస్తున్నారని తెలిపారు. కొన్ని శక్తులు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నప్పటికీ అందరూ ఓపికతో, శాంతితో, సౌభాగ్యంతో కలిసి మెలసి ఈ దేశ, రాష్ట్ర అభివృద్ధి కోసం సోదర భావంతో అందరం కలిసి కృషి చేయాలని కోరారు.

# నెమళ్లు సాయం కోరుతున్నయ్

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు**

హెచ్‌సీయూ సమీపంలోని కంచ గచ్చిబౌలి భూముల విషయంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఇప్పటికైనా స్పందించాలని భారాస కార్య నిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ డిమాండ్ చేశారు. భూముల వ్యవహారంపై 'ఎక్స్' వేదికగా ఆయన స్పందించారు.

"400 ఎకరాల విలువైన స్థలాన్ని నాశనం చేస్తూ గ్రీన్ మర్డర్‌కు పాల్పడుతున్నారు. ఆ స్థలంలో బుల్డోజర్లు, జేసీబీలు తిరుగుతున్నాయి. వాటిని చూసి అక్కడి నెమళ్లు సాయం కోసం చూస్తున్నాయి. ఇప్పటికైనా రాహుల్ గాంధీ నోరు విప్పరా? ఇవన్నీ చూస్తూ కూడా ఆయన మాట్లాడకపోతే ఎలా?" అని కేటీఆర్ ప్రశ్నించారు. ఈ మేరకు కొన్ని వీడియోలు, ఫొటోలను కేటీఆర్ తన పోస్టుకు జత చేశారు.

కంచ గచ్చిబౌలి భూములపై టీజీఐఐసీ కీలక ప్రకటన చేసిన విషయం తెలిసిందే. ఆ 400 ఎకరాల భూమి ప్రభుత్వానిదేనని స్పష్టం చేసింది. ప్రాజెక్టులో సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సీయూ) భూమి లేదని తెలిపింది. ఈ మేరకు టీజీఐఐసీ ప్రకటన విడుదల చేసింది. "400 ఎకరాల భూమి ప్రభుత్వ స్వాధీనంలో ఉంది. అటవీ భూమి అంటూ తప్పుడు ప్రచారం జరుగుతోంది.

400 ఎకరాలు రెవెన్యూ రికార్డుల్లోనూ ప్రభుత్వ భూమిగానే ఉంది. దీనిలో బఫెల్లో లేక్, పీకాక్ లేక్ లేవు. ప్రపంచస్థాయి ఐటీ మౌలిక వసతులు, అనుసంధానత పెంపు, తగినంత పట్టణ స్థలాల లభ్యత అనే ప్రభుత్వ ప్రాధాన్యానికి ప్రస్తుత ప్రాజెక్టు కట్టుబడి ఉంది" అని టీజీఐఐసీ పేర్కొంది.



# రాష్ట్రానికి వర్ష సూచన



**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు**

మండుతున్న ఎండలు, ఉక్కపోత వాతావరణం నేపథ్యంలో వాతావరణశాఖ చల్లని కబురు చెప్పింది. భూ ఉపరితలం వేడెక్కడంతో పలు తెలంగాణ జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి మూడో తేదీ వరకు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే వీలుందని తెలిపింది. నాలుగో తేదీన వర్ష ప్రభావం తక్కువగా ఉండే అవకాశముందని పేర్కొంది. వర్షాల కారణంగా 2, 3 తేదీల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 34 డిగ్రీలు తక్కువగా నమోదవుతాయని వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఆదిలాబాద్, కుమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్, వనపర్తి, జోగులాంబ గద్వాల్, వికారాబాద్ తదితర జిల్లాల్లో వర్షం కురిసే అవకాశముందని తెలిపింది. పలుచోట్ల ఈదురుగాలులు కూడా వీచే వీలుందని పేర్కొంది.

# రాష్ట్రంలో గ్రీన్ మర్డర్

## అదే గొడ్డలి.. కొత్త చేతులు..

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు**

రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం కంచ గచ్చిబౌలిలో 400 ఎకరాలను వేలం వేయాలని సర్కార్ నిర్ణయించిన సంగతి తెలిసిందే. తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ (టీజీఐఐసీ) ద్వారా 400 ఎకరాలను వేలం వేసి 20 వేల కోట్లు సమకూర్చుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది. అయితే భూమిని వేలం వేయాలనుకునే నిర్ణయాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని బీజేపీ కొన్ని రోజులుగా డిమాండ్ చేస్తోంది. ప్రభుత్వం వేలం వేయాలనుకుంటున్న భూమికి అటవీ భూమి అని.. అందులో అరుదైన వృక్షజాతులు, పక్షిజాతులతో సహా నెమళ్లు, వలస పక్షులు, కొండ చిలువలు, నక్షత్ర తాబేళ్లు, జింకలు, అడవి పందులు వంటి వైవిధ్యభరితమైన జీవజాతులు ఉన్నాయని ఆ పార్టీ నేతలు అంటున్నారు. ఈ నేపథ్యంలో బీజేపీ ఎంపీ, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కీలక కామెంట్స్ చేశారు. రేవంత్ ప్రభుత్వంపై ట్విట్టర్ వేదికగా తీవ్రస్థాయిలో ఫైరయ్యారు. తెలంగాణలో గ్రీన్ మర్డర్ జరుగుతోందని మండిపడ్డారు. గతంలో బీఆర్ఎస్.. ఇప్పుడు కాంగ్రెస్ అదే పని చేస్తుందన్నారు. బీఆర్ఎస్ చెట్లకు కోతలు వేస్తే కాంగ్రెస్ కోతలు మరింత లోతుగా ఉన్నాయన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో బీఆర్ఎస్ 25 లక్షల చెట్లను నరికివేసిందని బండి సంజయ్ విమర్శించారు. హరితహారం ముసుగులో పర్యావరణానికి నష్టం కలిగించే కోనోకార్పస్ మొక్కలను బహుమతిగా ఇచ్చిందని ఎద్దేవా చేశారు. ఇప్పుడు కంచ గచ్చిబౌలిలో జరిగిన హరిత విధ్వంసంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేరిందని అన్నారు. అదే గొడ్డలి.. కొత్త చేతులని.. తెలంగాణలో అటవీ నిర్మూలన మాఫియాను ప్రోత్సహిస్తున్నారని బండి సంజయ్ విమర్శించారు.



మరోవైపు హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం సమీపంలోని కంచ గచ్చిబౌలి భూముల వేలం రద్దు చేయాలని విద్యార్థులు ఆందోళనలు చేస్తున్నారు. వర్సిటీ భూములను చదును చేయడాన్ని ఆపాలంటూ స్టూడెంట్స్ ఆందోళనను ఉద్ధృతం చేశారు. చదను చేసేందుకు వచ్చిన బుల్డోజర్లను అడ్డుకున్నారు. ఈ నేపథ్యంలో పోలీసులు భద్రతను పెంచారు. ఆదివారం రాత్రి యూనివర్సిటీ వద్ద ఉద్రిక్తత నేపథ్యంలో పలువురు విద్యార్థులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అరెస్ట్ చేసిన విద్యార్థులను, విద్యార్థి నేతలను రాత్రి 10 తర్వాత పోలీస్ స్టేషన్ నుంచి విడుదల చేశారు. అయితే ఇవాళ కూడా ఆందోళనలు కొనసాగే అవకాశం ఉన్న నేపథ్యంలో పోలీసులు అప్రమత్తమయ్యారు.

**అభ్యంతరాలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలి: బండి సంజయ్**

ఎంఐఎం, భారాస, కాంగ్రెస్ పార్టీలన్నీ ఒక్కటేనని భాజపా నేత, కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మూడు పార్టీలు ఏకమయ్యాయని ఆరోపించారు. కాంగ్రెస్, భారాసకు ఓట్లున్నా పోటీ చేయడం లేదన్నారు. కాంగ్రెస్, భారాస కలిసి ఎంఐఎంను గెలిపించే ప్రయత్నం చేస్తున్నాయన్నారు.

గ్రూప్ 1 అభ్యర్థుల అభ్యంతరాలను రాష్ట్ర ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంలో న్యాయ విచారణ చేయాలన్నారు. "భారాస హయాంలో గ్రూప్ 1 పేపర్ లీక్ అయింది. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గ్రూప్ 1లో అవకతవకలు జరిగాయని ఆరోపణలు వస్తున్నాయి. గ్రూప్ 1 అభ్యర్థుల ఫిర్యాదులు పరిగణనలోకి తీసుకోవాలి. మూల్యాంకనంలో జరిగిన అవకతవకలను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోవాలి. న్యాయవిచారణ జరిపించాలి. కష్టపడి చదివిన అభ్యర్థులకు అన్యాయం చేయొద్దు" అని బండి సంజయ్ పేర్కొన్నారు.

# పకడ్బందీగా 'రాజీవ్ యువ వికాసం' అమలు చేయండి: భట్టి విక్రమార్క



**వరంగల్, తెలంగాణ ముచ్చట్లు**

నిరుద్యోగుల కోసం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'రాజీవ్ యువ వికాసం' పథకం దరఖాస్తుల గడువును తెలంగాణ ప్రభుత్వం పొడిగించింది. ఏప్రిల్ 14 వరకు దరఖాస్తులు చేసుకునేందుకు అనుమతిచ్చింది. ఈ పథకం అమలు తీరుపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులతో మాట్లాడారు. పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు. మంత్రి శ్రీధర్‌బాబు, సీఎస్, పలువురు కలెక్టర్లు ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

రాజీవ్ యువ వికాసం పథకం కింద లబ్ధిదారులకు ప్రయోజనం చేకూర్చేందుకు ప్రభుత్వం యూనిట్ల విలువ ఆధారంగా రుణాలను మూడు క్యాటగిరీలుగా విభజించింది. క్యాటగిరీ 1 కింద రూ.లక్ష వరకు రుణం అందిస్తుంది. అందులో 80 శాతం రాయితీ ఉంటుంది. క్యాటగిరీ 2 కింద రూ.లక్ష నుంచి రూ.2 లక్షల వరకు రుణాలను మంజూరు చేస్తుంది. అందులో 70 శాతం రాయితీ కల్పిస్తుంది. క్యాటగిరీ 3 కింద రూ.2 లక్షల నుంచి రూ.3 లక్షల లోపు రుణాలను అందజేయనుండగా.. అందులో 60 శాతం రాయితీ లభిస్తుంది.




# ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్

**వరంగల్, తెలంగాణ ముచ్చట్లు**

ఛత్తీస్‌గఢ్ అడవుల్లో మరోసారి ఎన్‌కౌంటర్ జరిగింది. బస్తర్ ప్రాంతంలో సోమవారం భద్రతా సిబ్బంది, మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో ఓ మహిళా మావోయిస్టు మృతి చెందింది. ఆమెను వరంగల్ వాసి రేణుకగా గుర్తించారు. మృతురాలి తలపై రూ.25 లక్షల రివార్డు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. దంతెవాడ, బీజాపూర్ జిల్లాల సరిహద్దులోని అటవీ ప్రాంతంలో మావోయిస్టులు నక్కినట్లు నిఘా వర్గాల నుంచి సమాచారం అందింది. దీంతో డీఆర్‌జీ సిబ్బంది యాంటీనక్సలైట్ ఆపరేషన్ చేపట్టారు. ఈక్రమంలో మావోయిస్టులు కాల్పులకు తెగబడగా.. భద్రతా సిబ్బంది ఎదురుకాల్పులు జరిపారు. ఎన్‌కౌంటర్ అనంతరం ఘటనాస్థలంలో ఓ మహిళా నక్సలైట్ మృతదేహాన్ని గుర్తించినట్లు అధికారులు తెలిపారు.



మృతురాలిని తెలంగాణలోని వరంగల్‌కు చెందిన రేణుక అలియాస్, చైతి అలియాస్ సరస్వతిగా గుర్తించారు. ఈమె మావోయిస్టు స్పెషల్ జోనల్ కమిటీ సభ్యురాలిగా వ్యవహరిస్తున్నట్లు అధికారులు తెలిపారు. దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ ప్రెస్ టీమ్ ఇన్‌ఛార్జ్‌గా ఉన్నట్లు పేర్కొన్నారు. ఆమె తలపై రూ.25లక్షల రివార్డు ఉన్నట్లు చెప్పారు. ఎన్‌కౌంటర్ జరిగిన ప్రాంతంలో భారీఎత్తున తుపాకులు, ఇతర ఆయుధాలు, పేలుడు పదార్థాలను భద్రతా సిబ్బంది స్వాధీనం చేసుకున్నారు.

తాజా ఎన్‌కౌంటర్‌తో కలిపి ఈ ఏడాది ఇప్పటివరకు ఛత్తీస్‌గఢ్‌లో 135 మంది మావోయిస్టులను భద్రతా సిబ్బంది హతమార్చారు. ఇందులో 119 మంది ఒక్క బస్తర్ డివిజన్‌లోనే మరణించినట్లు అధికారులు తెలిపారు. గత శనివారం సుక్మా, బీజాపూర్‌లో జరిగిన రెండు ఎన్‌కౌంటర్లలో 18 మంది మావోయిస్టులు చనిపోయారు. వీరిలో 11 మంది మహిళలే కావడం గమనార్హం.

# ఔటర్‌పై బాదుడే బాదుడు

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు**

హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డుపై టోల్ ఛార్జీలు పెరగనున్నాయి. ఏప్రిల్ 1వ తేదీ నుంచి కొత్త టోల్ ధరలు అమల్లోకి రానున్నాయి. కారు, జీప్, వ్యాన్‌లకు కిలోమీటర్‌కు 10 పైసలు, మినీ బస్, ఎల్‌సీవీలకు కిలోమీటర్‌కు 20 పైసలు, బస్సు, 2 యాక్సిల్ బస్సులకు రూ.6.69 నుంచి రూ.7కి పెంచారు. భారీ వాహనాలకు కిలోమీటరుకు రూ.15.09నుంచి రూ.15.78కి పెరిగింది. ఈ ఛార్జీల పెంపుపై వాహనదారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

**30 ఏళ్ల లీజుకు..**

ప్రస్తుతం ఐఆర్‌బీ ఇన్‌ఫ్రా సంస్థ టోల్ వసూలు చేస్తోంది. హెచ్‌ఎండీఏ పరిధిలోని హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ నిర్వహణలో ఉండే ఓఆర్‌ఆర్‌ను.. ఐఆర్‌బీ సంస్థ 30 ఏళ్ల కాలానికి లీజుకు తీసుకుంది. హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు పొడవు 158 కిలోమీటర్లు ఉంటుంది. హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్‌ఎండీఏ) దీన్ని నిర్మించింది. రూ.6,696 కోట్ల వ్యయంతో ఓఆర్‌ఆర్‌ను నిర్మించారు.

**సగటున రూ.2 కోట్లు..**



రోజుకు సగటున 1.5 లక్షల వాహనాలు ఓఆర్‌ఆర్‌పై ప్రయాణిస్తాయి. ప్రస్తుతం రోజుకు సగటున 2 కోట్ల రూపాయల టోల్ వసూలు అవుతోందని తెలిసింది. ఔటర్ రింగు రోడ్డు నిర్వహణ బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం 30 సంవత్సరాల పాటు ప్రైవేటు సంస్థకు లీజుకు ఇచ్చింది. అయితే, దీనికి సంబంధించిన టెండర్లలో అవకతవకలు జరిగాయని.. ప్రభుత్వానికి నష్టం వాటిల్లిందని విమర్శలు వచ్చాయి. దీనిపై అప్పట్లో ప్రతిపక్ష పార్టీలు ఆరోపణలు చేశాయి.

**ప్రతీ ఏడాది ఏప్రిల్ 1న..**

రహదారుల నిర్వహణ, మరమ్మతులు, వంతెనలు, సొరంగాలు వంటి వాటి ఖర్చులు పెరుగుతున్నందున.. టోల్ ఛార్జీలు పెరుగుతాయని అధికారులు చెబుతున్నారు. ప్రతి సంవత్సరం టోల్ ఛార్జీలు ఏప్రిల్ 1వ తేదీన పెరుగుతాయి. వివిధ వాహనాలకు వాటి పరిమాణం, దూరం ఆధారంగా టోల్ పన్ను లెక్కిస్తారు. ట్రక్కులు, బస్సులు వంటి భారీ వాహనాలు కార్ల కంటే ఎక్కువ టోల్ ట్యాక్స్ చెల్లించాల్సి ఉంటుంది. ఎందుకంటే చిన్న వాహనాల కంటే భారీ వాహనాల వల్ల రోడ్లకు ఎక్కువ నష్టం వాటిల్లుతోంది.

**టోల్ ప్లాజాల వద్ద ఏ సౌకర్యాలు ఉండాలి..**

టోల్ ప్లాజాల వద్ద శుభ్రమైన, పరిశుభ్రమైన మరుగుదొడ్లు ఉండాలి. ప్రయాణికులకు సురక్షితమైన తాగునీరు అందుబాటులో ఉండాలి. ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తితే, ప్రథమ చికిత్స చేయడానికి అవసరమైన ఏర్పాట్లు ఉండాలి. వాహనాలు పాడైతే, వాటిని రిపేర్ చేయడానికి మెకానిక్‌లు అందుబాటులో ఉండాలి. ప్రయాణికులు విశ్రాంతి తీసుకోవడానికి అనువైన గదులు ఉండాలి. ప్రయాణికులు తినడానికి మంచి హోటళ్లు లేదా రెస్టారెంట్లు ఉండాలి. ప్రయాణికులకు సమాచారం అందించడానికి ఒక కేంద్రం ఉండాలి.

**బోర్డులు స్పష్టంగా ఉండాలి..**

ప్రయాణ సమయంలో ఏదైనా అత్యవసర పరిస్థితి ఏర్పడితే, అంబులెన్స్ అందుబాటులో ఉండాలి. టోల్ ప్లాజా వద్ద భద్రతా సిబ్బంది ఉండాలి. ఫాస్ట్ ట్యాగ్, ఇతర పద్ధతుల ద్వారా టోల్ వసూలు వేగంగా జరగాలి. టోల్ ప్లాజాకు సంబంధించిన సూచిక బోర్డులు స్పష్టంగా కనిపించేలా ఉండాలి. పిల్లల సంరక్షణకు బేబీ కేర్ రూమ్స్ అందుబాటులో ఉండాలి.

## వేగంగా కొనసాగుతున్న
# పునరుద్ధరణ పనులు

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు**

ఎస్ఎల్‌బీసీ టన్నెల్ వద్ద కొనసాగుతున్న సహాయక చర్యలపై.. సహాయక బృందాల ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి. ఎస్ఎల్‌బీసీ సొరంగంలో జరిగిన ప్రమాద ప్రదేశంలో నిరంతరాయంగా సహాయక చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. కన్వేయర్ బెల్ట్ పునరుద్ధరణను వేగవంతం చేసి, సహాయక చర్యలను మరింత సమర్థవంతంగా కొనసాగిస్తున్నట్లు ప్రత్యేక అధికారి వివరించారు.

**ప్రతికూల పరిస్థితుల్లోనూ..**

రాష్ట్ర ప్రభుత్వం సహాయక చర్యలను నిరంతరం పర్యవేక్షిస్తున్నదని, ఆర్మీ, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, హైడ్రా, సింగరేణి మైన్స్ రెస్క్యూ, దక్షిణ మధ్య రైల్వే బృందాలు ప్రతికూల పరిస్థితుల్లోనూ 24 గంటల పాటు శ్రమిస్తున్నరని శివశంకర్ వివరించారు. 'సహాయక బృందాలు, నిపుణులు సమన్వయంతో పనిచేస్తున్నారు. మైనింగ్ ప్రమాదాల్లో నిష్ణాతులైన వారి సేవలను వినియోగించుకుంటున్నాం. వారి సలహాలు సూచనలు తీసుకుంటూ సహాయక చర్యలు చేపడుతున్నాం' అని ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి చెప్పారు.

**కన్వేయర్ బెల్ట్ పునరుద్ధరణ..**

'ప్రస్తుతం టన్నెల్ లో కన్వేయర్ బెల్ట్ ను 13,630 మీటర్ల నుండి 13,730 వరకు (వంద మీటర్లు) పునరుద్ధరిస్తున్నాం. తద్వారా టన్నెల్ లోపల ఎస్కవేటర్ల సహాయంతో మట్టిని బయటికి తరలించడం సులభం అవుతుంది. సొరంగంలో కొనసాగుతున్న సహాయక చర్యల్లో దక్షిణ మధ్య రైల్వే సిబ్బంది టన్నెల్లోపల సహాయక చర్యలకు అడ్డంకిగా ఉన్న స్టీల్ను కత్తిరించి.. లోకో ట్రైన్ ద్వారా బయటికి తరలిస్తున్నారు' అని శివశంకర్ వివరించారు.

**అభినందనీయం..**

'సొరంగంలోని ఊట నీటిని ప్రతిరోజు అత్యధిక సామర్థ్యం గల పంపుల ద్వారా బయటికి పంపించేస్తున్నాం. సహాయక బృందాలు ప్రతినిత్యం తమకు కేటాయించిన పనిని దిగ్విజయంగా పూర్తి చేస్తున్నారు. సహాయక పనులను వేగవంతం చేస్తున్నారు. సహాయక సిబ్బంది పండుగలను సైతం లెక్కచేయకుండా సహాయక చర్యల్లో పాల్గొనడం అభినందనీయం' అని కొనియాడారు.

**ముందస్తు జాగ్రత్తలతో..**



'మట్టి తవ్వకాలకు అనుగుణంగా వెంటిలేషన్ పునరుద్ధరణ జరుగుతుంది. సహాయక సిబ్బందికి ఎటువంటి సమస్యలు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నాం' అని ప్రత్యేక అధికారి స్పష్టం చేశారు. ఈ సమీక్ష సమావేశంలో నాగర్ కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ దేవ సహాయం, ఆర్మీ అధికారులు వికాస్ సింగ్, విజయ్ కుమార్, ఎస్డిఆర్ఎఫ్ అధికారి గిరిధర్ రెడ్డి, హైడ్రా అధికారి సుదర్శన్ రెడ్డి, దక్షిణ మధ్య రైల్వే అధికారి నేతి చంద్ర, సింగరేణి మైన్స్ రెస్క్యూ అధికారి, జేపీ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# 400 ఎకరాల భూమి ప్రభుత్వానిదే

(మొదటిపేజీ తరువాయి)

అయితే ఈ వివాదంపై టీజీఐఐసీ తాజాగా స్పందించింది.

కంచె గచ్చిబౌలి భూముల వివాదంపై టీజీఐఐసీ కీలక ప్రకటన చేసింది. ఆ 400 ఎకరాల భూమి ప్రభుత్వానిదేనని పేర్కొంది. ఈ ప్రాజెక్టులో హెచ్‌సీయూ భూములు లేవని స్పష్టంచేసింది. ఈ భూములు ప్రభుత్వానివేనని కోర్టులో నిరూపించుకుందని వెల్లడించింది. ఓ ప్రైవేటు సంస్థకు 21 ఏళ్ల క్రితం కేటాయించిన భూమిని కోర్టులో న్యాయపోరాటం ద్వారా దక్కించుకుందని తెలిపింది. ప్రస్తుతం అభివృద్ధి చేస్తున్న భూమిలో చెరువులు లేవని తెలిపింది. ఈ భూమిలో ఒక్క అంగుళం భూమి కూడా సెంట్రల్ యూనివర్సిటీది కాదని టీజీఐఐసీ పేర్కొంది.

**400 ఎకరాలపై వివాదం**

రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం కంచె గచ్చిబౌలిలో 400 ఎకరాల భూమి వివాదంపై తెలంగాణ పారిశ్రామిక మౌలిక వసతుల కల్పన సంస్థ (టీజీఐఐసీ) ప్రకటన విడుదల చేసింది. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం కంచె గచ్చిబౌలి గ్రామం సర్వే నంబర్ 25లోని 400 ఎకరాల భూమిని 2004, జనవరి 13వ తేదీన నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం క్రీడా వసతుల అభివృద్ధికి ఐఎంజీ అకడమీస్ భారత ప్రైవేట్ లిమిటెడ్‌కు కేటాయించింది. ఐఎంజీ అకడమీస్ తన ప్రాజెక్టును ప్రారంభించకపోవడంతో 2006, నవంబరు 21న నాటి రాష్ట్ర ప్రభుత్వం ఆ కేటాయింపును రద్దు చేసి ఏపీ యూత్ అడ్వాన్స్‌మెంట్, టూరిజం అండ్ కల్చరల్ డిపార్ట్‌మెంట్‌కు కేటాయించింది.

ఈ భూమి కేటాయింపులపై ఐఎంజీ అకడమీస్ హైకోర్టులో 2006లో రిట్ పిటిషన్ నంబర్ దాఖలు చేసింది. ఈ న్యాయపోరాటం సుదీర్ఘ కాలం కొనసాగింది. రాష్ట్రంలో ఏర్పడిన నూతన ప్రభుత్వం ఈ అంశాన్ని చాలా తీవ్రంగా పరిగణించింది. ఈ కేసులో హైకోర్టు ప్రభుత్వానికి అనుకూలంగా 2024, మార్చి 7వ తేదీన ఉత్తర్వులు ఇచ్చింది. హైకోర్టు తీర్పును ఐఎంజీ అకడమీస్ సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ ద్వారా సవాల్ చేసింది. ఈ పిటిషన్‌కు వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వం పోరాడింది. 2024 మే 3న సుప్రీంకోర్టు ఐఎంజీ అకడమీస్ దాఖలు చేసిన పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. దీంతో ఆ 400 ఎకరాల భూమి ప్రభుత్వానికి దక్కింది.



టీజీఐఐసీ విజ్ఞప్తి మేరకు శేరిలింగంపల్లి మండలం డిప్యూటీ కలెక్టర్, తహశీల్దార్ రెవెన్యూ రికార్డుల ప్రకారం కంచెగచ్చిబౌలిలోని 400 ఎకరాలు ప్రభుత్వ భూమిగా నిర్ధారించారు. ఆక్రమణలకు గురికాకుండా తర్వాత అభివృద్ధి పనులకు గానూ ఆ భూమిని స్వాధీనం చేసుకోవాలని సూచించారు. 2022 సెప్టెంబరు 14న జారీ చేసిన జీవో ప్రకారం భూ కేటాయింపులకు సంబంధించిన కొత్త విధానం ఆధారంగా కంచె గచ్చిబౌలిలోని 400 ఎకరాల ప్రభుత్వ భూమిని కొలిచి హక్కులు బదిలీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం 2024 జూన్ 19న సూచించింది.

ఐటీ, ఇతర ప్రాజెక్టుల ఏర్పాటుకు తమకు ఆ 400 ఎకరాలు కేటాయించాలని టీజీఐఐసీ 2024 జూన్ 19న ప్రతిపాదనలు సమర్పించింది. ఆ భూమిని స్వాధీనం చేసుకునేందుకు అనుమతించాలని విజ్ఞప్తి చేసింది. ప్రభుత్వ రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం కంచె గచ్చిబౌలిలోని 400 ఎకరాల ప్రభుత్వ భూమి హక్కులను టీజీఐఐసీకి బదలాయిస్తూ 2024 జూన్ 24న ఉత్తర్వులు జారీ చేశారు. ఆ 400 ఎకరాల భూమికి సంబంధించి పంచనామా నిర్వహించి 2024 జులై 1న టీజీఐఐసీకి అప్పగించారు.

ఈ విధంగా ఆ 400 ఎకరాల భూమి ప్రభుత్వం స్వాధీనంలో ఉంది. అయితే కొన్ని మీడియాల్లో తప్పుగా వస్తున్నట్లు ఇందులో అటవీ భూమి లేదని రెవెన్యూ రికార్డుల్లోనూ ప్రభుత్వ భూమిగానే ఉందని స్పష్టం చేసింది.

**హెచ్సీయూ అధికారుల సమన్వయంతోనే హద్దుల గుర్తింపు**

టీజీఐఐసీకి కేటాయించిన 400 ఎకరాల భూమికి సంబంధించిన ఉమ్మడి హద్దుల గుర్తింపునకు టీజీఐఐసీ యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ రిజిస్ట్రార్‌కు 2024 జులై 04న లేఖ రాశారు. ఆ తర్వాత యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ రిజిస్ట్రార్ వ్యక్తిగతంగా కలిశారు. టీజీఐఐసీ జోనల్ మేనేజర్ యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ రిజిస్ట్రార్ కు మెయిల్ కూడా చేశారు. హెచ్సీయూ రిజిస్ట్రార్ సమ్మతితోనే గతేడాది జులై 19న యూనివర్సిటీ అధికారులు రెవెన్యూ, మండల అధికారుల సమక్షంలో సర్వే జరిగింది. అదే రోజు హద్దులు నిర్ధారించారు. టీజీఐఐసీ అభివృద్ధి చేస్తున్న 400 ఎకరాల్లో బఫెల్లో లేక్, పీకాక్ లేక్ లేవని తెలిపింది. కొన్ని మీడియాల్లో వీటి విషయంలో తప్పుడు వార్తలు వస్తున్నాయని పేర్కొంది.

**రాళ్ల అమరిక, చెరువుల పరిరక్షణ**

ఈ సర్వేను పరిశీలించిన టీజీఐఐసీ లేఅవుట్‌లో మష్‌రూమ్ రాక్స్‌తో పాటు ఇతర రాళ్ల అమరిక గ్రీన్ స్పేస్ పరిరక్షించాలని ప్రణాళిక సిద్ధం చేసింది. తర్వాత మాస్టర్‌ప్లాన్‌లో ఆ ప్రాంతంలో సుస్థిరాభివృద్ధికి సమగ్ర పర్యావరణ యాజమాన్య ప్రణాళిక తయారు చేయాలని నిశ్చయించింది. టీజీఐఐసీ యూనివర్సిటీ భూములు ఆక్రమించలేదని, ఇప్పుడు ఉన్న జలవనరులు, రాళ్ల అమరిక దెబ్బతీయడం లేదని స్పష్టం చేసింది. ఆ 400 ఎకరాల ప్రభుత్వ భూమిని మాస్టర్‌ప్లాన్ ప్రకారం సాధ్యమైనంత ఎక్కువగా వినియోగించుకునేందుకు 2025, ఫిబ్రవరి 28న టీజీఐఐసీ రిక్వెస్ట్ ఫర్ ప్రపోజల్స్ జారీ చేసింది.

# రాష్ట్రానికి వాన్‌గార్డ్

50 మిలియన్లకు పైగా పెట్టుబడిదారులకు తమ సేవలు అందిస్తోంది. హైదరాబాద్‌లో వాన్‌గార్డ్ ఏర్పాటుచేసే కేంద్రం 'ఇన్నోవేషన్ హబ్'గా పనిచేయనుంది. హైదరాబాద్‌లో వాన్‌గార్డ్ జీసీసీ ఏర్పాటుకు ముందుకు రావడం ఆనందంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ''తెలంగాణ రైజింగ్ విజన్‌లో భాగంగా హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి జీసీసీ గమ్యస్థానంగా తీర్చిదిద్దుతున్నాం. వాన్‌గార్డ్ రాకతో ప్రపంచస్థాయిలో హైదరాబాద్ మరింత బలపడుతుంది. మన దేశంలోని ప్రతిభను ఉపయోగించుకోవడానికి, సాంకేతిక నిపుణులకు ఉద్యోగ అవకాశాలను మెరుగుపరుస్తుంది. ప్రభుత్వం తరఫున కంపెనీకి తగినంత సహకారం అందిస్తాం'' అని భరోసా ఇచ్చారు. హైదరాబాద్‌లో వైవిధ్యమైన ప్రతిభతో పాటు.. జీవననాణ్యత, సాంకేతిక నైపుణ్యం, ఆవిష్కరణలకు అనుకూలమైన వాతావరణం ఉందని కంపెనీ సీఈవో సలీం రాంజీ అభిప్రాయపడ్డారు. రాష్ట్రప్రభుత్వ సహాయ సహకారాలతో హైదరాబాద్‌ను తమకు అనువైనచోటుగా ఎంచుకున్నామన్నారు. ఏఐ, మొబైల్, క్లౌడ్ టెక్నాలజీల్లో ప్రతిభావంతులైన ఇంజినీర్లకు అవకాశాలు కల్పించనుండడం సంతోషంగా ఉందని రాంజీ తెలిపారు.

**ఎస్ఆర్‌హెచ్-హెచ్‌సీఏ వివాదం**

హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ , సన్‌రైజర్స్ హైదరాబాద్ వివాదంపై సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. హెచ్‌సీఏ పై వస్తున్న ఆరోపణలపై విచారణ జరపాలని విజిలెన్స్ అధికారులను సీఎం ఆదేశించారు. ఐపీఎల్ టికెట్లు, పాస్‌ల కోసం హెచ్‌సీఏ వేధిస్తోందని ఎస్ఆర్‌హెచ్ ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. ఉచిత టికెట్ల కోసం హెచ్‌సీఏ నుంచి ఎదురవుతున్న బెదిరింపుల నేపథ్యంలో తీవ్ర ఆందోళన చెందినట్లు హెచ్‌సీఏ కోశాధికారికి సన్‌రైజర్స్ ప్రతినిధి రాసిన లేఖ వెలుగులోకి వచ్చింది. ఒప్పందం ప్రకారం హెచ్‌సీఏకు 10శాతం (3900)



కాంప్లిమెంటరీ టికెట్లు కేటాయిస్తున్నామని, 50 సీట్ల సామర్థ్యం ఉన్న ఎఫ్ 12ఏ కార్పొరేట్ బాక్స్ టికెట్లు కూడా అందులో భాగమేనని ఆయన లేఖలో పేర్కొన్నారు. కానీ, ఈ ఏడాది దాని సామర్థ్యం 30 మాత్రమే అని పేర్కొంటూ... అదనంగా మరో 20 టికెట్లు కేటాయించాలని అడిగారని తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే గత మ్యాచ్ సందర్భంగా ఎఫ్3 బాక్సుకు తాళాలు వేశారని తెలిపారు. ఈ వ్యవహారం సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి వెళ్లడంతో హెచ్‌సీఏ తీరుపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హెచ్‌సీఏపై వస్తున్న ఆరోపణలపై విచారణ జరపాలని విజిలెన్స్ అధికారులను ఆదేశించారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయంగా మేఘరెడ్డి అభయ హస్తం

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం అల్వాల్ గ్రామ హరిజన వాడలో ఆదివారం వ్యక్తి దోబ్బల.హరిజన కురుమూర్తి (48) అనారోగ్య కారణంగా ఆకాల మృతి చెందాడు,విషయం తెలుసుకున్న అల్వాల్ గ్రామ కాంగ్రెస్ నాయకుడు మాజీ ఉప సర్పంచ్ సుదర్శన్ రెడ్డి,నియోజకవర్గ ఎమ్మెల్యే తూడి మేఘ రెడ్డి కి సమాచారం ఇవ్వగా తక్షణమే స్పందించి ఫోన్ లో మేఘరెడ్డి అభయహస్తం ద్వారా మృతుడి కుటుంబానికి 5 వేల ఆర్థిక సాయని ,సుదర్శన్ రెడ్డి చేతుల మీదుగా అందింపచేశారు.ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీటీసీ కొడుకు బోందల కురుమూర్తి యాదవ్,ఆదిత్య రెడ్డి, మైభు,చెన్నయ్య,సాయన్న,మన్నెం,కొందన్న,బాలయ్య,హరిజన కురుమూర్తి.. తదితరులు పాల్గొన్నారు.






# స్మార్ట్ కిడ్జ్ లో ఘనంగా రంజాన్ వేడుకలు




**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

ముస్లింల పవిత్ర పర్వదినం ఈద్‌ఉల్‌ఫితర్ పర్వదిన వేడుకలను స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో శనివారం ముందస్తు వేడుకలు నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు మతసామరస్యాన్ని ప్రతిబింబిస్తూ ప్రత్యేక నమాజ్ నిర్వహించారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకొని ఈద్ ముబారక్ అంటూ ఈద్‌ఉల్ ఫితర్ శుభాకాంక్షలు తెలిపారు. సేమ్యాలు, మిఠాయిలు పంచుతూ తమ ఆత్మీయ అనుబంధాన్ని చాటారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ అన్ని పర్వదినాల విశిష్టతను విద్యార్థులకు తెలియచెప్పేందుకు ఈద్‌ఉల్‌ఫితర్ పర్వదిన వేడుకలను తమ పాఠశాలలో నిర్వహించామని తెలిపారు. 30 రోజులపాటు రంజాన్ నెలలో కఠోర ఉపవాస దీక్షను నిర్వహించి ఆధ్యాత్మిక వైభవాన్ని చాటి చెప్పారని తెలిపారు. రంజాన్ నెల అనంతరం షవ్వాల్ నెల ప్రారంభం రోజున ఈద్‌ఉల్‌ఫితర్ పర్వదినాన్ని నిర్వహిస్తున్నారని పవిత్ర ఖురాన్ భూమికి చేరిన వేడుకలను పురస్కరించుకొని ఈ పర్వదినాన్ని నిర్వహిస్తున్నారన్నారు. మత సామరస్య ప్రాధాన్యత సమాజంలో ఎల్లప్పుడూ వెల్లివిరియాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# బెస్ట్ సోషల్ ఆక్టివిస్ట్ గా పత్తిపాటి

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

మెగా హెల్పింగ్ ఫౌండేషన్ పి. శిరీష రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన గ్లోబల్ ఐకాన్ అవార్డ్స్ మరియు బంగారు నంది అవార్డ్స్ కార్యక్రమాన్ని బి. యం బిర్లా సైన్స్ మ్యూజియం భాస్కర్ ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమానికి మాస్ స్వచ్ఛంద సంస్థ చైర్మన్ పత్తిపాటి లక్ష్మి కాంతమ్మ కు బెస్ట్ సోషల్ ఆక్టివిటీస్ అవార్డును అందజేశారు అలాగే లక్ష్మి కాంతమ్మ తో పాటుగా 130 మందికి వారు చేసిన ప్రతిభను గుర్తించి పి. శిరీష రెడ్డి మెగా హెల్పింగ్ ఫౌండేషన్ అధినేత్రి అవార్డ్స్ ను సినీ సెలబ్రిటీలు చేతుల మీదుగా అందించడం జరిగిందివక్తలు మాట్లాడుతూ భవిష్యత్తు లో లక్ష్మి కాంతమ్మ మరెన్నో సేవా కార్యక్రమాలు చేసి మరెన్నో అవార్డులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి చీఫ్ గెస్ట్స్ మరియు గెస్ట్స్ గా ఫేమస్ ఫిలిం యాక్టర్ డాక్టర్. బాబు మోహన్ , ఫార్మర్ మినిస్టర్ గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్ర మరియు తెలంగాణ పి. రుద్ర శ్రీనివాస్ రుద్ర ఫౌండేషన్ యం. డీ రుద్ర పీపుల్స్ పవర్ పార్టీ ప్రెసిడెంట్ నెక్సన్ మాస్టర్ తెలుగు ఫిల్మ్ కొరియోగ్రాఫర్, అనుప్రసాద్ హెల్త్ మరియు ఫిట్నెస్ మోటివేటర్, శేఖర్ భాష బిగ్ బాస్ ఫేమ్, సూర్య టెలివిజన్ యాక్టర్, కిరణ్ , యాంకర్ విచ్చేసి ఈ కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా విజయవంతం చేశారు.



## రాజీవ్ యువ వికాస్ దరఖాస్తు

# గడువును పొడిగించాలి

**- యువత రాజీవ్ యువ వికాస్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

**- కాంగ్రెస్ యువ నాయకుడు దయ్యాల శేఖర్**

**వనపర్తి,తెలంగాణ ముచ్చట్లు:**



తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాస్ పథకానికి సంబంధించి దరఖాస్తుల గడువును పొడిగించాలని పెద్దమందడి మండలం వెల్టూరు గ్రామ కాంగ్రెస్ యువ నాయకుడు దయ్యాల శేఖర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు దయ్యాల శేఖర్ సోమవారం ఒక ప్రకటనలో మాట్లాడుతూ... రాజీవ్ యువ వికాస్ దరఖాస్తుల గడువు ఏప్రిల్ 5వ తేదీన ముగియనుంది. ఈ నేపద్యంలో తరచు మీసేవలో నెట్ వర్క్ సమస్యలు పలెత్తుతున్నాయని నిరుద్యోగ యువతకు కుల, ఆదాయ ధ్రువపత్రాలు సమయానికి రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని, అలాగే ఉగాది, రంజాన్ వరుస సెలవులతో చాలా మంది యువత దరఖాస్తు చేసుకోలేకపోయారని అన్నారు. కనుక ప్రభుత్వం దీనిని గమనించి రాజీవ్ యువ వికాస్ దరఖాస్తు గడువును పొడిగించాలని కోరుతూ... ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేశారు. అలాగే తెలంగాణలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు ఈ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారని అన్నారు. రాష్ట్రంలో ఐదు లక్షల మందికి 6000 కోట్ల రూపాయల రాయితీ రుణాలు మంజూరు చేస్తున్నారని అన్నారు. ఒక్కో లబ్ధిదారునికి 4 లక్షల వరకు రుణం మంజూరు చేయనున్నారు. 60% నుంచి 80% వరకు రైతుతో ఈ రుణాలు మంజూరు చేయనున్నట్లు ఆయన తెలిపారు. రాజీవ్ యువ వికాస్ పథకానికి సంబంధించి దరఖాస్తుల స్వీకరిస్తున్నారని ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక పక్కా ఉద్యోగాలు కల్పిస్తున్న, కొంతమంది యువత వారి కుటుంబ పరిస్థితులు బాగా లేకపోవడంతో చదువుకున్నప్పటికీ నిరుద్యోగులుగా మిగిలిపోయారు. వారికోసమే రాజీవ్ వికాస్ పేరుతో 6000 వేల కోట్లతో తెలంగాణ రాష్ట్రంలోని 5 లక్షల మంది యువతకు స్వయం ఉపాధి కల్పించబోతున్నట్లు తెలిపారు. ఈ పథకాన్ని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, అలాగే వనపర్తి ఎమ్మెల్యే మెఘా రెడ్డికి దయ్యాల శేఖర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## రాజీవ్ యువ వికాసం

# ప్రతిష్టాత్మక పథకం




**- పదివేల కోట్లు వెచ్చిస్తున్నాం**

**- ఏప్రిల్ 14 వరకు దరఖాస్తులు స్వీకరించండి**

**- వీడియో కాన్ఫరెన్స్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**

**హన్మకొండ,తెలంగాణ ముచ్చట్లు:**

రాజీవ్ యువ వికాసం పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తుంది, అధికారులు అప్రమత్తంగా ఉండి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఆదేశించారు. సోమవారం సాయంత్రం ప్రజా భవన్ నుంచి ఆయన చీఫ్ సెక్రటరీ, సెక్రటరీలు, జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించి అధికారులకు సూచనలు చేశారు. నిరుద్యోగ యువత వారి కాళ్లపై వారు నిలబడాలన్న మహోన్నత ఆశయంతో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకానికి పదివేల కోట్లు ఖర్చు చేస్తుందని, అధికారులు అంతా మనసుపెట్టి పనిచేయాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. దశాబ్ద కాలంగా నిరుద్యోగ యువతపై ఇంత పెద్ద మొత్తంలో ఎప్పుడూ నిధులు ఖర్చు చేయలేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డ్రీమ్ ప్రాజెక్ట్ ఇది అని వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తాను ఈ పథకం ప్రగతిపై నిరంతరం సమీక్షిస్తామని అన్నారు. వరుస సెలవుల నేపథ్యంలో ఏప్రిల్ 14 వరకు దరఖాస్తు గడువు పెంచాలని అధికారులను ఆదేశించారు. జూన్ 2న అర్హులకు శాంక్షన్ లెటర్లు ఇవ్వాలని అన్నారు. జూన్ 2 నుంచి 9 వరకు ప్రతి రోజు ఒక మండలం చొప్పున నియోజకవర్గం అంతటా శాంక్షన్ లెటర్లు అందజేయాలని తెలిపారు. జూన్ 9 తర్వాత శిక్షణ కార్యక్రమాలు ప్రారంభించాలని, 50 వేల వరకు లబ్ధి పొందిన వారికి వారం రోజులపాటు, 50 వేల నుంచి రెండు లక్షల వరకు లబ్ధి పొందిన వారికి 15 రోజులపాటు, 2 లక్షల నుంచి నాలుగు లక్షల వరకు ప్రయోజనం పొందిన వారికి నెలరోజుల పాటు శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. శిక్షణ పూర్తి చేసుకొని వచ్చిన వారికి వెంటనే గ్రౌండింగ్ చేసి నగదు అందజేయాలని కోరారు. జూలై మొదటి వారం కల్లా గ్రౌండ్ ఈ కార్యక్రమం పూర్తి చేయాలని ఆదేశించారు. దరఖాస్తుల స్వీకరణ మొదలు గ్రౌండ్ వరకు నిరుద్యోగ యువత ఇబ్బందులు ఎదుర్కోకుండా ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించేందుకు ప్రతి జిల్లాలో ఒక యువ అధికారిని నియమించాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, జిల్లా బీసీ సంక్షేమ అధికారి రామ్ రెడ్డి, మైనార్టీ వెల్ఫేర్ అధికారి మురళీధర్ రెడ్డి , ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాలరాజు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.








## ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పర్యటించిన

# మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు

**- మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకట వీరయ్య, మెచ్చా నాగేశ్వరరావు లతో కలసి పలు కార్యక్రమాలకు హాజరైన మాజీ ఎంపీ నామ**

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

సోమవారం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్ సభాపక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పర్యటించారు. అందులో భాగంగా అశ్వారావుపేట, సత్తుపల్లి నియోజకవర్గాల్లో జరిగిన పలు కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకట వీరయ్య, మెచ్చా నాగేశ్వరరావు లతో కలసి పాల్గొన్నారు. ముందుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం సూరంపాలెం గ్రామం లో జరిగిన మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మోరంపూడి అప్పారావు సోదరుడు రమేష్ దశదిన కర్మ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు తో కలసి పాల్గొని రమేష్ చిత్రపటానికి పూలు వేసి నివాళ్లు అర్పించి మోరంపూడి అప్పారావు తో పాటుగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం సత్తుపల్లి నియోజకవర్గం, సత్తుపల్లి పట్టణం లో గాదే సత్యనారాయణ, రూరల్ మండలం తాళ్లమడ గ్రామానికి చెందిన మందలపు సుబ్బారావు ఇటీవల మరణించగా వారి కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తో కలసి వెళ్లి పరామర్శించారు. అలానే వేంసూరు మండలం, ధూళ్ల కొత్తూరు గ్రామానికి చేరుకొని బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉప్పలపాటి సుబ్బారావు దశదిన కర్మ కార్యక్రమం లో స్థానిక మండల నాయకులతో కలసి పాల్గొని సుబ్బారావు చిత్రపటానికి నివాళ్లు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు

ఈ కార్యక్రమాల్లో బిఆర్ఎస్ నాయకులు తాళ్లూరి జీవన్ కుమార్, అవినేని శేషయ్య, కనకమేడల సత్యనారాయణ, వైరా మండల పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, మధిర టౌన్ నాయకులు, మొండితోక జైకర్, రంగశెట్టి కోటేశ్వరరావు, కొఠారి రాఘవరావు, గొడ్డేటి మాధవరావు,తన్నీరు రవి,

బిఆర్ఎస్ నాయకురాలు వగ్గేలా పూజ, ములకలపల్లి మాజీ ఎంపీపీ మట్ల నాగమణి, చండ్రుగొండ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దారా వెంకటేశ్వరరావు (బాబు), అన్నపురెడ్డిపల్లి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బోయినపల్లి సుధాకర్, మాజీ వైస్ ఎంపీపీ నరకుళ్ల సత్యనారాయణ, చండ్రుగొండ టౌన్ పార్టీ అధ్యక్షులు సురా వెంకటేశ్వరరావు, మండల నాయకులు, భూపతి రమేష్, వంకాయల పాటి బాబురావు, పోషం హనుమంతరావు, నల్లమల వెంకట నారాయణ,నరకుళ్ల వాసు, సిహెచ్ రామరాజు, అన్నపురెడ్డిపల్లి మండల నాయకులు భారత రాంబాబు, వీరబోయిన వెంకటేశ్వర్లు, కొత్తూరు వెంకటేశ్వరరావు, వీరబోయిన అప్పారావు, దమ్మపేట మండల కార్యదర్శి దొడ్డా రమేష్, మండల నాయకులు చీకటి రామయ్య, బేతిని నాగేశ్వరావు, మన్నెం అప్పారావు, తాటి బొజ్జి, బాల శ్రీనివాసరావు, దొడ్డా శ్రీరామ్ మూర్తి, అశ్వారావుపేట మండల బిఆర్ఎస్ నాయకులు

**కాసాని చంద్రమోహన్,**
**మందపాటి రాజమోహన్ రెడ్డి**
**కోటూరి మోహన్**

యూఎస్ ప్రకాష్ రావు, సత్తుపల్లి మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కూసంపూడి మహేష్, యాగంటి శ్రీనివాసరావు, సత్తుపల్లి మాజీ జెడ్పిటిసి కూసంపూడి రామారావు, నాయకులు మల్లూరి అంకం రాజు, వల్లభనేని పవన్, పర్వతనేని వేణు, వినుకొండ వెంకటేశ్వరరావు, గాదే సురేష్, వేంసూర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పాల వెంకటరెడ్డి, మాజీ ఎంపీపీ పొగుట్ల వెంకటేశ్వరరావు, మారోజు సురేష్, మాజీ వైస్ ఎంపీపీ దొడ్డ వెంకట కృష్ణారెడ్డి, పుచ్చకాయల శంకర్ రెడ్డి, కంటే వెంకటేశ్వరరావు, మిరియాల ప్రసాద్, కూరపాటి చెన్నారావు మేడా వెంకటేశ్వరరావు, మందడపు అశోక్ కుమార్, లగడపాటి శ్రీను, కర్నాటి సీతారాములు, చిత్తారు ఇందుమతి, భూక్య జ్యోతి, నామ సేవ సమితి పాల్వంచ రాజేష్, రేగళ్ల కృష్ణ ప్రసాద్, దుగ్గిదేవర యుదిస్టర్ తదితరులు పాల్గొన్నారు.

## పుల్లమ్మ దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న

# మల్లిబాబు యాదవ్,చిలకల వెంకట నరసయ్య

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

ఖమ్మం జిల్లా యాదవ సంఘం నాయకులు, కీర్తిశేషులు, మాజీ ఎంపీపీ పల్లెబోయిన శంకర్, పల్లెబోయిన చంద్రం మాతృమూర్తి, ప్రముఖ స్వాతంత్ర సమరయోధురాలు పల్లె బోయిన పుల్లమ్మ ఇటీవల అనారోగ్యంతో స్వగ్రామ మైన రఘునాథపాలెం మండలం బూడిదంపాడు గ్రామంలో మరణించడంతో మంగళవారం నాడు జరిగిన వారి దశ దిన కర్మ కార్యక్రమాలలో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ పాల్గొని శ్రద్ధాంజలి ఘటించి వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి, మాతృమూర్తి చనిపోవడంతో వారి కుమారుడైన పల్లెబోయిన చంద్రంను ఓదార్చి కుటుంబానికి మనోధైర్యం కల్పించారు. ఖమ్మం జిల్లాలో యాదవుల అభివృద్ధికి పాటుపడుతున్న చంద్రం మాతృమూర్తి చనిపోవడం చాలా తీరని లోటని విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర కార్పొరేటర్లు పల్లెబోయిన భారతి, మలీదు వెంకటేశ్వర్లు, మలీదు నాగేశ్వరరావు చేతుల నాగేశ్వరరావు, కాకనబోయిన మధు, వాకధాని పుల్లారావు పల్లె బోయిన రవి అల్లిక అంజయ్య, పల్లెబోయిన పుల్లారావు, వాకదాని కోటేశ్వరరావు

మొరిమేకల కోటయ్య, బండారు ప్రభాకర్, దేవరాజ్ శీలం పుల్లయ్య భూక్యా నాగేంద్రబాబు పాటిబండ్ల ప్రసాదు బాదావత్ నాగరాజు, చిర్ర శంకర్ కాకన బోయిన బోయిన సంగయ్య, పల్లెబోయిన చంద్రం తదితరులు పాల్గొన్నారు



## ముస్లిం సోదరులకు రంజాన్

# శుభాకాంక్షలు తెలిపిన మండల కాంగ్రెస్ నాయకులు

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

నేడు రంజాన్ పర్వదినం సందర్భంగా.. పెద్దమందడి మండల కాంగ్రెస్ నాయకులు ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. సోమవారం రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని పెద్దమందడి మండల కేంద్రంలోని ఈద్గా వద్ద ఏర్పాటుచేసిన ప్రత్యేక ప్రార్థన కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. భక్తిశ్రద్ధలతో రంజాన్ పండుగను జరుపుకుంటున్న ముస్లిం సోదరులను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. నెలరోజులపాటు కఠిన ఉపవాస దీక్షలు, కురాన్ పఠనం , ప్రార్థనలతో రంజాన్ మాసం ముగిసిందని, జకాత్ పేరుతో సాటివారిని ఆదుకునే దయాగుణం ముస్లిం వర్గంలోని మానవత్వానికి ప్రతిరూపమని మండల కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. ఇస్లాం పై విశ్వాసం ఉన్న ప్రతి ఒక్కరికి హృదయపూర్వక రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. అల్లా చూపిన మార్గంలో నడవాలని, అల్లా దీవెనలు అందరికీ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ముస్లిం సోదరులతో ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని, రంజాన్ పర్వదినాన్ని కుటుంబ సభ్యులతో సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పెంటన్న యాదవ్ , సింగల్ విండో అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, సింగల్ విండో మాజీ అధ్యక్షులు ఐ సత్య రెడ్డి, వనపర్తి జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి మోజెర్ల మాజీ సర్పంచ్ గట్టు మన్యం, పెద్దమందడి మాజీ సర్పంచ్ వెంకట్ స్వామి, త్రినాథ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## క్రాంతి కుమార్, దిలీప్‌లకు

# నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే రాజయ్య

**స్టేషన్ ఘనపూర్, తెలంగాణ ముచ్చట్లు:**

స్టేషన్ ఘనపూర్ మండల కేంద్రానికి చెందిన చింత క్రాంతి కుమార్ ఆదివారం జరిగిన రోడ్డుప్రమాదంలో మరణించగా, సోమవారం స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి డాక్టర్ తాటికొండ రాజయ్య వారి ఇంటికి వెళ్లి క్రాంతి కుమార్ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు.

అదే విధంగా, ధర్మసాగర్ మండలం తాటికాయల గ్రామానికి చెందిన ఎర్ర దిలీప్ ప్రమాదవశాత్తు మరణించడంతో, తాటికొండ రాజయ్య వారి నివాసానికి వెళ్లి దిలీప్ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

ఈ కార్యక్రమాల్లో ఎర్ర అశోక్, ఎర్ర వెంకటస్వామి, పట్ల మీస రాజయ్య, బొల్లెపాక సంపత్, పట్ల మహేష్, బొల్లెపాక నగేష్, బొల్లెపాక రమేష్, పట్ల రమేష్, గుర్రపు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.









## సింగరేణిలో అత్యధికంగా 12 మిలియన్ టన్నుల బొగ్గు

# ఉత్పత్తి సాధించిన జే.వి.ఆర్ ఓసి ఉద్యోగులు

**ఉద్యోగులను అభినందిస్తూ యాజమాన్యం ప్రోత్సాహక బహుమతులు ఇవ్వాలని వినతిపత్రం ఇచ్చిన ఐఎన్టీయూసీ నాయకులు.**

**సత్తుపల్లి,తెలంగాణ ముచ్చట్లు:**

సింగరేణి సత్తుపల్లి జే.వి.ఆర్ ఓసీలో 2024 2025 ఆర్థిక సంవత్సరంలో యాజమాన్యం నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి 112 లక్షల టన్నులు ( 12 మిలియన్లు ) సాధించిన సందర్భంగా జేవిఆర్ఓసి లో పని చేస్తున్న సూపర్వైజర్లకు , ఉద్యోగులకు , కాంట్రాక్ట్ ఉద్యోగులకు , అధికారులకు సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ ( ఐఎన్టియుసి ) అభినందనలు తెలిపారు.

సింగరేణిలోని అత్యధిక ఉత్పత్తి సాధించిన ఉద్యోగులకు సింగరేణి యాజమాన్యం ప్రత్యేక ప్రోత్సాహ బహుమతులు ఇవ్వాలని ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రహల్లాద్ , మేనేజర్ రాజేశ్వరరావు లకు వినతి పత్రం ఇచ్చిన ఐఎన్టీయూసీ నాయకులు.

బ్రాంచ్ కార్యదర్శి తీగల క్రాంతి కుమార్ మాట్లాడుతూ సింగరేణి సంస్థకు సత్తుపల్లి బొగ్గు గనులు తలమానికం అని సింగరేణి సంస్థ వార్షిక లక్ష్యం 72 మిలియన్ టన్నులలో సత్తుపల్లి జే.వి.ఆర్ ఓసి , కిష్టారం ఓసి , జే.వి.ఆర్ సి.హెచ్.పి ఉద్యోగులు సమిష్టి కృషితో సుమారు 14 మిలియన్లు ఉత్పత్తి మరియు రవాణా సాధించిన ఉద్యోగులకు , అధికారులకు అభినందనలు తెలియజేశారు. సింగరేణి వివిధ ఏరియాలలో ఎక్కడా లేనివిధంగా అత్యధికంగా ఉత్పత్తి సాధించిన సత్తుపల్లి ఉద్యోగుల సంక్షేమం కోసం కృషి చేయాలని యాజమాన్యాన్ని కోరారు. త్తుపల్లి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సత్తుపల్లి జనరల్ కార్యాలయం ప్రారంభించాలని కోరారు.

ఉద్యోగుల పలు సమస్యల పరిష్కారానికి సుమారు 80 కిలోమీటర్లు ప్రయాణం చేసి కొత్తగూడెం జనరల్ మేనేజర్ కార్యాలయం వెళ్లాల్సి వస్తుందని తెలియజేశారు.

అదేవిధంగా సత్తుపల్లిలో సింగరేణిలో ప్రత్యక్షంగా పరోక్షంగా సుమారు 4500 మంది ఉద్యోగుల కుటుంబాలు ఆరోగ్యం మరియు సంక్షేమ విషయమై ప్రస్తుత డిస్పెన్సరీని ఆధునికరించి అన్ని వసతులతో కూడిన సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్, బ్రాంచ్ జాయింట్ సెక్రెటరీ నాగ ప్రకాష్ , రామారావు ( ఫిట్ సెక్రెటరీ , జె.వి.ఆర్ ఓసి ) ,బాలాజీ ( ఫిట్ సెక్రటరీ , కిష్టారం ఓసి ) , నాగేశ్వరరావు ( ఫిట్ సెక్రటరీ , జె.వి.ఆర్ సి.హెచ్.పి ) ,జే.వి.ఆర్ ఓసి అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు కోటి , సురేష్ , ఐ వి రెడ్డి , నాయకులు రషీద్ ,చంద్రశేఖర్ , బాలకృష్ణ ,రామచందర్ ,దావూద్ , కాజా మొయినుద్దీన్ ,నరేందర్ , రత్నాకర్ , కలవల శ్రీనివాస్, పొట్టి కిరణ్,మురళి,వెంకటస్వామి,జనగామ శ్రీనివాస్, షటక్ బాబు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# షలెం రాజు కు శుభాకాంక్షలు తెలిపిన ఐ.ఎన్.టి.యు.సి

**- వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్,రజాక్**

**సత్తుపల్లి,తెలంగాణ ముచ్చట్లు:**

కొత్తగూడెం ఏరియా సింగరేణిలో అత్యధిక ఉత్పత్తి మరియు రవాణా సాధించుటకు దిశా నిర్దేశం చేసిన జనరల్ మేనేజర్ శాలెం రాజు కు శుభాకాంక్షలు తెలియజేసిన ఐ.ఎన్.టి.యు.సి సీనియర్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్ , కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్.

సింగరేణి 11 ఏరియాలో అత్యధిక బొగ్గు ఉత్పత్తి సాధించి కొత్తగూడెం ఏరియా ప్రథమ స్థానంలో నిలుపుటకు కృషిచేసిన కొత్తగూడెం ఏరియా సూపర్వైజర్లకు , ఉద్యోగులకు , అధికారులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

అదేవిధంగా కొత్తగూడెం ఏరియాలో వీ.కే ఓసి ( జీకే ఓసి ) మైన్ అనుమతులు రావడానికి కృషి చేసిన అధికారులకు అభినందనలు తెలియజేస్తూ వీ.కే ఓసి (జీకే ఓసి ) మైన్ సింగరేణి ఉద్యోగుల తోనే ఉత్పత్తి ప్రారంభించాలని కోరారు. గతంలో అనుమతులు ఆలస్యం అవుతున్న సందర్భంలో దూరప్రాంతాలకు డిప్యూటేషన్ పై పంపిన ఉద్యోగులను కొత్తగూడెం వీ.కే ఓసి ( జీ.కే ఓసి ) మైన్ కి సర్దుబాటు చేయాలని కోరారు.

సింగరేణి ఉద్యోగులకు అధికారులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో సింగరేణి పురోభివృద్ధికి జనక్ ప్రసాద్ నాయకత్వంలో ఐఎన్టీయూసీ యూనియన్ పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు.

ఐ.ఎన్.టి.యు.సి యూనియన్ ఎల్లప్పుడూ కార్మికుల పక్షాన పోరాటం చేస్తుందని , కార్మికుల నూతన హక్కుల సాధన , ఆర్థిక ప్రయోజనాలను కాపాడే దిశగా ఐఎన్టీయూసీ యూనియన్ నిరంతరం పోరాటం చేస్తుందని తెలియజేశారు.



# ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్ధన లో పాల్గొన్న ఎమ్మెల్యే , తుమ్మల





**సత్తుపల్లి, తెలంగాణ ముచ్చట్లు:**
**రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ యువ నాయకుడు తుమ్మల యుగంధర్. ఈద్గాలో ముస్లిం సోదరులతో కలిసి రంజాన్ ప్రార్ధన లో పాల్గొన్నారు.**
**ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని, సహాయ సహకారాలు అందిస్తాము అని అన్నారు.రాష్ట్ర మంత్రి బట్టి విక్రమార్క,తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహకారంతో ముస్లిం పెద్దలు తెలిపిన అన్ని సమస్యలు పరిష్కరిస్తాము అని సత్తుపల్లి, కల్లూరు లో షాదీఖానా త్వరలో నే పూర్తి అవుతుంది అని తెలిపారు. అందరు సుఖ సంతోషాలతో ఉండాలి అని అల్లా ని ప్రార్థించారు.**
**ఈ కార్యక్రమం లో సత్తుపల్లి పట్టణం, సత్తుపల్లి మండలం కాంగ్రెస్ నాయకులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.**

# ఫిలిప్పీన్స్‌కు తెలంగాణ బియ్యం

**కాకినాడ, తెలంగాణ ముచ్చట్లు**

ఫిలిప్పీన్స్‌కు తెలంగాణ బియ్యం ఎగుమతి ప్రారంభమైంది. ఏపీలోని కాకినాడ పోర్టు నుంచి ఫిలిప్పీన్స్‌కు బియ్యం లోడ్‌తో వెళ్లే నౌకను సోమవారం హోప్ ఐలాండ్ సమీపంలోని ఇన్నర్ యాంకర్ వద్ద రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ ఉన్నతాధికారులు, వ్యవసాయ విశ్వవిద్యాలయ వీసీ జానయ్య, సీపోర్టు అధికారులు పాల్గొన్నారు. లోడింగ్ ప్రక్రియను పరిశీలించిన అనంతరం మంత్రి ఉత్తమ్ విలేకరులతో మాట్లాడారు. ‘‘తెలంగాణలోని మిగులు ధాన్యాన్ని ప్రపంచ మార్కెట్‌లలో విక్రయించే దిశగా ముందడుగు వేశాం. వచ్చే వర్షాకాలంలో 150 లక్షల టన్నులు, వేసవిలో 130 లక్షల టన్నులు ఉత్పత్తి అయ్యే అవకాశాలున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్దేశించిన కోటా కంటే అధికంగా రాష్ట్రంలో ధాన్యం ఉత్పత్తి అవుతోంది. మద్దతు ధర చెల్లించి ధాన్యం కొనుగోలుకు రాష్ట్రం భారీగా నిధులను వెచ్చిస్తోంది. కస్టమ్ మిల్లింగ్‌కు అయ్యే వ్యయాన్ని చెల్లించడంలో ఎఫ్‌సీఐ తీవ్ర జాప్యం చేయడం వల్ల ప్రభుత్వంపై వడ్డీల భారం పడుతోంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర అవసరాలకుపోను మిగులు బియ్యాన్ని విదేశాలకు ఎగుమతి చేయాలని నిర్ణయం తీసుకున్నాం. నాణ్యత పరిశీలించి దిగుమతి చేసుకోవడానికి ఫిలిప్పీన్స్ ముందుకొచ్చింది. మొత్తం 8 లక్షల టన్నుల ఐఆర్ 64/1010 రకం బియ్యం ఎగుమతికి ఫిలిప్పీన్స్‌తో రాష్ట్ర పౌరసరఫరాల సంస్థకు ఒప్పందం కుదిరింది. మొదటి విడతగా లక్ష టన్నులు ఎగుమతి చేస్తున్నాం. రూ.45 కోట్ల విలువైన 12,500 టన్నులతో మొదటి నౌక బయల్దేరింది. రైతులకు మేలు చేయడానికి ఆఫ్రికాతోపాటు ఆగ్నేయాసియాలోని పలు దేశాలతో మార్కెటింగ్ ఒప్పందాలు చేసుకుంటాం. ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుంది. తెలంగాణ బియ్యం త్వరలో అంతర్జాతీయ మార్కెట్లలో బలమైన స్థానాన్ని పొందుతుందని విశ్వసిస్తున్నాం. రైతుల ఆదాయాన్ని మెరుగుపరచడంతోపాటు రాష్ట్ర ఆర్థిక భారాన్ని తగ్గించే కార్యక్రమాలను ప్రభుత్వం చేపడుతోంది’’ అని ఉత్తమ్ తెలిపారు.







# డీసీసీబీ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం దంపతులను పరామర్శించిన మాజీ ఎంపీ నామ

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

ఖమ్మం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డీసీసీబీ) మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం ఆయన సతీమణి యాదమ్మ ప్రయాణిస్తున్న కారు ఖమ్మం నూతన కలెక్టరేట్ వద్ద రోడ్డు పై ఒక్కసారిగా గేదె అడ్డుగా రావడం తో కారు అదుపుతప్పి జరిగిన ప్రమాదం లో నాగభూషణం దంపతులు ఇద్దరికి స్వల్పంగా గాయాలు కాగా సోమవారం నాడు జిల్లా పర్యటన లో ఉన్న బీఆర్ఎస్ మాజీ లోక్ సభాపక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు నేరుగా ఖమ్మం కార్పొరేషన్, మధురానగర్ కాలనీలోని నాగభూషణం నివాసానికి వెళ్లి ప్రమాదానికి గల కారణాలను, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని పరామర్శించి, త్వరగా కోలుకోవాలిని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కూరకుల కుమారులు వెంకట్, వలరాజు లతో పాటు తాళ్లూరి జీవన్ కుమార్, చిరుమామిళ్ళ నాగేశ్వరరావు, వల్లభనేని రామారావు, మోరంపూడి ప్రసాద్ రావు, గొడ్డేటి మాధవరావు, గొల్లపూడి హరికృష్ణ, మొర్రిమెకల కోటయ్య, చిత్తారు ఇందుమతి, భూక్య అశోక్, బానోత్ బాలాజీ, షేక్ మీరా, యువజన నాయకులు పాల్వంచ రాజేష్, సరిపూడి గోపి సందేశ్, రేగళ్ల కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పథకం

# విజయవంతం చేయండి

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

పాలేరు నియోజకవర్గంలో రేపటి నుంచి ప్రతిష్టాత్మకంగా అమలు కానున్న సన్న బియ్యం పంపిణీ పథకాన్ని అన్ని మండలాల్లో విజయవంతం చేయాలని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆయా మండల కేంద్రాల్లో జరిగే బియ్యం పంపిణీ కేంద్రాల వద్ద మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రతినిధులుగా ప్రజలకు పథకం ఆవశ్యకతను గురించి వివరించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు సూచించారు. ఈ మేరకు సోమవారం ఓ ప్రకటన విడుదల చేశారు.

## ఈద్గా మైదానంలో

# నమాజ్ లో పాల్గొన్న ఎమ్మెల్యే



**పాలకుర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

పవిత్రమైన రంజాన్ పండుగను పురస్కరించుకుని, పాలకుర్తి పట్టణంలోని ఈద్గా మైదానంలో ముస్లిం సోదరులు నిర్వహించిన ప్రత్యేక నమాజ్ ప్రార్థన కార్యక్రమంలో పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలు చేసి, పండుగ శుభాకాంక్షలు తెలిపారు. వారు మాట్లాడుతూ, రంజాన్ అనేది నిస్వార్థతకు, ఉపవాసానికి, ఆధ్యాత్మిక నియమ నిష్టలకు ప్రాతినిధ్యం వహించే పవిత్రమైన సమయం. ఈ నెల మనలో సహనాన్ని పెంపొందించి, దయా కరుణలు నింపుతుంది. అన్ని మతాల మధ్య సౌహార్దం, భౌతికాభివృద్ధి కన్నా మానవత్వం ప్రధానమని ఈ పండుగ గుర్తు చేస్తుంది. ముస్లిం సోదర, సోదరీమణులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు . మీ కుటుంబాల్లో ఆనందం, శాంతి, ఆయురారోగ్యాలు నిండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరికి, మతభేదాలు లేకుండా అభివృద్ధి కార్యక్రమాలు చేరేలా నా వంతు కృషి చేస్తానన్నారు. అందరి ఆశీర్వాదాలతో ప్రజాసేవ నిరంతరం కొనసాగుతుంది అని వారన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముస్లిం పెద్దలను, మత గురువులను కలిసి పరస్పర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం ప్రజలతో ముచ్చటించి, వారి అభిప్రాయాలు స్వీకరించారు.

## ఎల్‌ఆర్‌ఎస్ ఫీజుపై రాయితీ

# గడువు.. మళ్లీ పొడిగిస్తారా?

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు**

లే అవుట్ల క్రమబద్ధీకరణ పథకం (ఎల్‌ఆర్‌ఎస్) అమల్లో భాగంగా తెలంగాణ ప్రభుత్వం రాయితీ ప్రకటించిన విషయం తెలిసిందే. గత నాలుగేళ్లుగా పెండింగులో ఉన్న ప్లాట్లకు రిజిస్ట్రేషన్ చేసుకునే వీలును ప్రభుత్వం కల్పించింది. ఎల్‌ఆర్‌ఎస్ ఫీజును 25% రాయితీతో చెల్లించేందుకు అవకాశం కల్పించింది. సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులోనే నేరుగా క్రమబద్ధీకరణ ఫీజును చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని ప్రభుత్వం సూచించింది. మార్చి 31లోగా ఫీజు చెల్లించిన వారికి ఈ రాయితీ వర్తిస్తుందని వెల్లడించింది. 31న సెలవు అయినప్పటికీ ఎల్‌ఆర్‌ఎస్ ఫీజు చెల్లించేందుకు అవకాశం కల్పించింది. ఇందుకోసం రాష్ట్రంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు పనిచేసేలా స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. నేటితో ఆ గడువు ముగిసింది.

రాయితీపై ఎల్‌ఆర్‌ఎస్ ఫీజు చెల్లించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించినప్పటికీ ఆశించిన మేర రిజిస్ట్రేషన్లు జరగలేదు. ప్రజల నుంచి ప్రభుత్వం అనుకున్నంతమేర స్పందన రాలేదు. ఈ నేపథ్యంలో ఎల్‌ఆర్‌ఎస్ ఫీజుపై రాయితీ గడువును పొడిగించే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం మరోసారి చర్చించి నిర్ణయం తీసుకొనే అవకాశం కనిపిస్తోంది. ఇప్పుడిస్తున్న 25శాతం రాయితీ కొనసాగిస్తారా.. లేదా? అనే అంశంపై ఏప్రిల్ 2న నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. అయితే, ఇప్పుడిస్తున్న ఈ 25 శాతం రాయితీలో మార్పులు చేసే అవకాశం ఉందని అధికార వర్గాల సమాచారం.

ఎల్‌ఆర్‌ఎస్ కోసం 25,67,107 మంది దరఖాస్తు చేసుకోగా.. మార్చి 28 వరకు 3,25,538 మంది ఫీజు చెల్లించినట్లు పురపాలక పేర్కొంది. మరో 20,00,493 మందికి ఎల్‌ఆర్‌ఎస్ ఫీజు చెల్లించాలని పురపాలక శాఖ శనివారం లేఖలు రాసింది.

# ముప్పై ఏళ్లు వయసు దాటిన మహిళలు ఈ 5 ఆహారాలు అధికంగా తీసుకుంటే ఆర్థరైటిస్ రాదు



మహిళలకు 30 ఏళ్లు దాటిందంటే ఆరోగ్య విషయంలో ప్రత్యేక జాగ్రత్త అవసరమని అర్థం చేసుకోండి. ఎందుకంటే 30 ఏళ్లు దాటిన మహిళల్లో ఎముకలు బలహీనంగా మారడం మొదలవుతాయి. వారి ఎముక ద్రవ్యరాశి త్వరగా తగ్గుతుంది. అలాగే ఆర్థరైటిస్ వంటి వ్యాధుల బారిన పడే అవకాశం కూడా ఉంటుంది. 30 ఏళ్లు దాటిన మహిళలు ప్రత్యేకంగా ఆహారంలో కొన్ని పదార్థాలు ఉండేలా చూసుకోవాలి. ఇవి బలమైన ఎముకలను అందిస్తాయి. ఎముక అనారోగ్యాలు రాకుండా అడ్డుకుంటాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్ వంటి వ్యాధులు రాకుండా రక్షణ కల్పిస్తాయి.



## ఆకుపచ్చని ఆకుకూరలు

మార్కెట్లో దొరికే ఆకుపచ్చని ఆకుకూరలను అధికంగా తినాలి. ముఖ్యంగా మెంతికూర, పాలకూర వంటివి తినాల్సిన అవసరం ఉంది. వీటిలో విటమిన్ ఎ, విటమిన్ సి, విటమిన్ కె అధికంగా ఉంటాయి. ఇవి ఎముకలు ఆరోగ్యాన్ని కాపాడతాయి. కాబట్టి వీటిని కూరగా వండుకొని తిన్నా లేదా సలాడ్లలో వేసుకొని పచ్చిగా తిన్నా మంచిదే. వారంలో రెండు మూడు సార్లు ఈ ఆకుకూరలను తినడం వల్ల మంచి ఉపయోగాలు ఉంటాయి.

## చిక్కుళ్ళు

పప్పధాన్యాలు, బీన్స్ వంటివి రెండు మూడు రోజులకు ఒకసారి తినాల్సిన



అవసరం ఉంది. వీటిలో ప్రోటీన్, ఫైబర్ అధికంగా ఉంటాయి. అలాగే కాల్షియం కూడా మంచి మొత్తంలో ఉంటుంది. పెసరపప్పు, రాజ్మా, కొమ్ము శెనగలు వంటివి కూడా తినాలి. వాటిని సూప్, సలాడ్ రూపంలో తినడం వల్ల వారికి ఎముకలు బలంగా మారుతాయి. ఆర్థరైటిస్ వంటి



వ్యాధులు రాకుండా ఉంటాయి. క్యాల్షియం లోపం మహిళల్లో కనిపించదు.

## నువ్వులు

నువ్వుల్లో తెల్ల నువ్వులు, నల్ల నువ్వులు రెండు రకాలు ఉంటాయి. నల్ల



నువ్వులైనా, తెల్ల నువ్వులైనా కూడా ఆహారంలో భాగం చేసుకోవడం ఎంతో మంచిది. వీటిలో కాల్షియం, మెగ్నీషియం, విటమిన్ సి అధికంగా ఉంటాయి. ఎముకలు ఆరోగ్యానికి ఎంతో ప్రయోజనకరమైనవి. కూరల్లో పైనా నువ్వుల్ని చల్లుకోవడం లేదా నువ్వులతో ఏదైనా ఆహారాలు అంటే



నువ్వుల లడ్డులు వంటివి చేసుకొని తినడం చేయాలి. అలాగే పెరుగులో నువ్వులు కలుపుకొని తిన్నా కూడా ఆరోగ్యానికి ఎంతో మంచిది.

## పాల ఉత్పత్తులు

పాలు, పెరుగు, జున్ను, మజ్జిగ వంటివన్నీ కూడా క్యాల్షియంతో నిండి ఉంటాయి. అలాగే వీటిలో ఎంతో కొంత విటమిన్ డి కూడా ఉంటుంది. విటమిన్ డి అనేది క్యాల్షియం మన శరీరం గ్రహించడానికి అత్యవసరమైనది. కాబట్టి మీ ఆహారంలో ప్రతిరోజూ రెండుసార్లు ఏవైనా పాల ఉత్పత్తులు ఉండేలా చూసుకోండి.

## సోయాబీన్స్

సోయాబీన్స్ తో తయారు చేసే ఆహారాలు మార్కెట్లో అధికంగానే ఉంటాయి. సోయా టోఫు, మీల్ మేకర్ వంటివి సోయాతోనే తయారు చేస్తారు. వీటిలో ప్రోటీన్, క్యాల్షియం అధికంగా ఉంటుంది. కాబట్టి ప్రతి మూడు రోజులకు ఒకసారి సోయాబీన్స్ తో చేసిన ఆహారాన్ని తినడం వల్ల మహిళలకు ఎముకలు బలంగా మారుతాయి.

# పిల్లలకు చక్కిలిగింతలు పెట్టడం మీకు సరదాగా అనిపిస్తుందా? నిజానికి అది పిల్లలకు చాలా ప్రమాదకరం





పిల్లలకు చక్కిలిగింతలు పెట్టి నవ్వించడం అనేది ప్రతి ఇంట్లో జరిగేది. చిన్నపిల్లలకి ఇలా ఎక్కువగా కితకితలు పెడుతూ ఉంటారు. అయితే నిపుణులు చెబుతున్న ప్రకారం ఇది మంచి అలవాటు కాదు. మీకు తెలియకుండానే పిల్లలను బాధపెట్టే ఆట ఇది. కనీసం పిల్లలు కూడా అది బాధించే పని అని అర్థం చేసుకోలేరు. వారికి కూడా అది ఆనందంగానే ఉంటుంది. కానీ వారిలో ఎన్నో ఆరోగ్య సమస్యలు రావడానికి ఈ చక్కిలిగింతలు కారణం అవుతాయి.

## కితకితలు పెట్టినప్పుడు ఏం జరుగుతుంది?

పిల్లలకు కితకితలు పెట్టడం వల్ల అది నేరుగా మెదడులో ప్రభావాన్ని చూపిస్తుంది. ప్రతి ఒక్కరి మెదడులో ఒక చిన్న హైపోథాలమస్ అనే గ్రంధి ఉంటుంది. కితకితలు పెట్టినప్పుడు ఈ హైపోథాలమస్ గ్రంధిలో విపరీతమైన ప్రేరేపణలు కలుగుతాయి. ఆ ప్రేరేపణలు నేరుగా మెదడు మొదలు అంటే కాండం దగ్గర ప్రభావాన్ని చూపిస్తుంది.ఈ హైపోథాలమస్ గ్రంధి కూడా బాదంపప్పు ఆకారంలో అక్కడే ఉంటుంది. ఇది భావోద్వేగాలను, ఒత్తిడితో కూడిన పరిస్థితులను తట్టుకునేందుకు శరీరానికి సహాయపడుతూ ఉంటుంది. మీరు ఏదైనా ప్రమాదంలో ఉన్నారని గుర్తించి



నీకు ఆ విషయాన్ని తెలియజేసేది హైపోథాలమస్ గ్రంధి. అయితే చక్కిలిగింతలు పెట్టడం వల్ల ఈ హైపోథాలమస్ గ్రంధి అతిగా ప్రవర్తించడం మొదలవుతుంది. ఇది పిల్లలపై దీర్ఘకాలికంగా ఎంతో ప్రభావాన్ని చూపిస్తుంది.



## హైపోక్సియా

ప్రతిరోజూ ఎక్కువగా పిల్లలకు చక్కిలిగింతలు పెడితే ఉంటే ఆ వ్యక్తికి శ్వాస అందడం కష్టమైపోతుంది. దీనివల్ల శరీరం మొత్తానికి ఆక్సిజన్ ఒకేలా సరఫరా కాదు. దీని వల్ల ఆక్సిజన్ కొరత ఏర్పడుతుంది. ఇది హైపోక్సియా అనే సమస్యకు కారణం అవుతుంది.

అలాగే ప్రతిరోజు తీవ్రంగా చక్కిలిగింతలు పెట్టడం వల్ల కండరాల నియంత్రణ కోల్పోయే అవకాశం ఉంటుంది. ఇది తాత్కాలికంగానైనా పిల్లలపై ఎంతో ప్రభావాన్ని చూపిస్తుంది. తాత్కాలికంగా



పక్షవాతం బారిన పడే అవకాశం కూడా ఉంటుంది. ఈ సమస్యను కాటాప్లెక్సీ అని కూడా అంటారు.

చక్కిలిగింతలు పెట్టినప్పుడు కొందరు పిల్లల్లో తీవ్రభయాందోళనలు కలుగుతాయి. అలాగే అసౌకర్యంగా కూడా అనిపిస్తుంది. ముఖ్యంగా వారికి తట్టుకునే శక్తి తక్కువగా ఉన్నప్పుడు ఇలా వారిలో భయాందోళనలు కలుగుతాయి. కాబట్టి మీ పిల్లలకు కితకితలు పెట్టడం మంచి పద్ధతి కాదు.

కొందరు పిల్లలపై అతిగా ప్రవర్తిస్తూ ఉంటారు. వారు వద్దంటున్నా కూడా చక్కిలిగింతలు పెడుతూ ఉంటారు. కొందరు పిల్లలు శరీరం అవి తట్టుకోలేక వాంతులు అయ్యే అవకాశం ఉంటుంది. అలాగే మూత్రాన్ని నియంత్రించలేని పరిస్థితి వస్తుంది. శ్వాస తీసుకోలేకపోవడం వంటివి కూడా కనిపిస్తాయి.

చక్కిలిగింతలు పెట్టడం అనేది చూసేందుకు సరదాగా అనిపించవచ్చు. కానీ పిల్లల్లో మాత్రం బాధ. భయం వంటివి ఎక్కువ అయ్యేందుకు కారణం అవుతుంది. కాబట్టి కితకితలు పెట్టడం కూడా ఒక రకమైన హింసేనని అంటారు. వైద్య నిపుణులు ఎక్కువసేపు కితకితలు పెట్టడం వల్ల వారికి అసౌకర్యంగా, అవమానంగా అనిపిస్తుంది.

# అరంగేట్రంలోనే అదరహో..

## విజృంభించిన అశ్వని కుమార్
## బ్యాట్లెత్తేసిన కోల్‌కతా
## ముంబయి ఘనవిజయం
## మెరిసిన రికిల్టన్

అయిదుసార్లు ఛాంపియన్ ముంబయి ఇండియన్స్ ఐపీఎల్-18లో బోణీ కొట్టింది. మొదటి రెండు మ్యాచ్‌ల్లో ఓడిపోయిన ఆ జట్టు... మూడో మ్యాచ్‌లో చెలరేగిపోయింది. బంతితో, బ్యాటుతో తిరుగులేని ఆధిపత్యాన్ని ప్రదర్శించిన ముంబయి.. ఏకపక్ష పోరులో కోల్‌కతాను చిత్తుగా ఓడించింది. అరంగేట్ర పేసర్ అశ్వని కుమార్ అద్భుత బౌలింగ్‌తో కోల్‌కతా వెన్ను విరిచాడు. మిగతా ముంబయి బౌలర్లూ అదరగొట్టారు. అనంతరం ర్యాన్ రికిల్టన్ విధ్వంసంతో స్వల్ప లక్ష్యాన్ని ముంబయి అలవోకగా ఛేదించింది. కోల్‌కతాకు ఇది రెండో ఓటమి.



ఈ సీజన్ ఐపీఎల్‌లో ముంబయికి తొలి విజయం. ఆల్‌రౌండ్ ఆధిపత్యాన్ని ప్రదర్శించిన ఆ జట్టు సోమవారం 8 వికెట్ల తేడాతో కోల్‌కతా నైట్‌రైడర్స్‌ను చిత్తు చేసింది. కేకేఆర్ అన్ని విభాగాల్లోనూ తేలిపోయింది. అశ్వని కుమార్ (4/24), దీపక్ చాహర్ (2/19), బౌల్ట్ (1/23) ధాటికి మొదట కోల్‌కతా 16.2 ఓవర్లలో 116 పరుగులకే కుప్పకూలింది. రఘువంశీ (26; 16 బంతుల్లో 3×4, 1×6) టాప్ స్కోరర్. రికిల్టన్ (62 నాటౌట్; 41 బంతుల్లో 4×4, 5×6) చెలరేగడంతో లక్ష్యాన్ని ముంబయి 12.5 ఓవర్లలో రెండు వికెట్లు మాత్రమే కోల్పోయి ఛేదించింది.



### ముంబయి అలవోకగా..:

స్వల్ప లక్ష్యాన్ని ముంబయి ఆడుతూ పాడుతూ ఛేదించింది. ఓపెనర్ రికిల్టన్ విధ్వంసక బ్యాటింగ్‌తో లక్ష్యాన్ని మరింత చిన్నదిగా మార్చేశాడు. ప్రత్యర్థికి చిన్న అవకాశమైనా ఇవ్వలేదు. రోహిత్‌తో కలిసి ఇన్నింగ్స్ ఆరంభించిన అతడు.. కోల్‌కతా బౌలర్లపై విరుచుకుపడ్డాడు. ఆరో బంతికి గానీ ఖాతా తెరవలేకపోయిన అతడు.. ఆ తర్వాత దంచి కొట్టాడు. జాన్సన్ బౌలింగ్‌లో వరుసగా 4, 6తో అతడి ఉతుకుడు మొదలైంది. అక్కడి నుంచి ఎడాపెడా ఫోర్లు, సిక్స్‌లు కొడుతూ పోయాడు. రోహిత్ (13) త్వరగానే నిష్క్రమించినా.. రికిల్టన్ జోరు తగ్గలేదు. ఆరో ఓవర్లో జట్టు స్కోరు 46 వద్ద రోహిత్ ఔట్ కాగా.. ఆ తర్వాత జాక్స్ (16; 17 బంతుల్లో 1×6) సహకారంతో రికిల్టన్ స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. నరైన్ వేసిన ఓ ఓవర్లో అతడు రెండు సిక్స్‌లు బాదేశాడు. ఈ క్రమంలో 33 బంతుల్లో అర్ధశతకం పూర్తి చేశాడు. రెండో వికెట్‌కు 45 పరుగులు జోడించాక విల్ జాక్స్ నిష్క్రమించగా.. సూర్యకుమార్ (27 నాటౌట్; 9 బంతుల్లో 3×4, 2×6)తో కలిసి రికిల్టన్ లాంఛనం పూర్తి చేశాడు.

### కోల్‌కతా దాసోహం:

బ్యాటుతో కోల్‌కతా ఘోరంగా విఫలమైంది. ముంబయి సూపర్ బౌలింగ్‌కు కుదేలైన ఆ జట్టు పూర్తిగా తేలిపోయింది. కనీస ప్రతిఘటన లేకుండానే దాసోహమంది. క్రమం తప్పకుండా వికెట్లు పోవడంతో ఏ దశలోనూ ఇన్నింగ్స్ ఊపందుకోలేదు. ఏ ఒక్కరూ నిలబడలేదు. వచ్చిన బ్యాటర్ వచ్చినట్లే పెవిలియన్ బాట పట్టాడు. వాంఖడే పిచ్ బౌన్స్, స్వింగ్‌కు చక్కని సహకారాన్నివ్వగా.. పరిస్థితులను ముంబయి పూర్తిగా సద్వినియోగం చేసుకుంది. ముఖ్యంగా అరంగేట్ర పేసర్ అశ్వని కుమార్ అదిరే బౌలింగ్‌తో ఆకట్టుకున్నాడు. తొలి ఐపీఎల్ మ్యాచ్‌లోనే నాలుగు వికెట్లు పడగొట్టిన తొలి భారత బౌలర్‌గా అతడు ఘనత సాధించాడు. కేకేఆర్ బ్యాటర్లు పరిస్థితులకు తగినట్లు ఆడలేకపోయారు. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన కోల్‌కతాకు ఆరంభమే పెద్ద షాక్. స్కోరు బోర్డుపై రెండు పరుగులైనా చేరాయో లేదో ఓపెనర్లిద్దరూ పెవిలియన్ బాట పట్టారు. తొలి ఓవర్లో బౌల్ట్ ఔట్ స్వింగింగ్ డెలివరీకి నరైన్ (0) బౌల్డయ్యాడు. రెండో ఓవర్లో డికాక్ (1)ను చాహర్ ఔట్ చేశాడు. కెప్టెన్ రహానె (11)ది కూడా అదే దారి. జట్టును కష్టాల్లోకి నెట్టేసి మూడో వికెట్‌గా వెనుదిరిగాడు. ఎడమచేతి వాటం పేసర్ అశ్వని కుమార్ బౌలింగ్‌లో అతడు తిలక్ వర్మకు చిక్కాడు. అశ్వని ఐపీఎల్‌లో తాను వేసిన తొలి బంతికే వికెట్ పడగొట్టడం విశేషం. రూ.23.75 కోట్లకు కోల్‌కతాకు సొంతమైన వెంకటేశ్ అయ్యర్ (3) అంచనాలను అందుకోలేకపోయాడు. మరోసారి నిరాశపరిచాడు. ఏమాత్రం విశ్వాసంతో కనిపించని అతడు.. దీపక్ చాహర్‌కు దొరికిపోయాడు. షార్ట్ బంతిని అప్పర్ కట్ ఆడబోయిన అయ్యర్.. వికెట్‌కీపర్‌కు చిక్కాడు. పవర్ ప్లే ముగిసేసరికి 41/4తో కోల్‌కతా కష్టాల్లో పడింది. కొన్ని చక్కని షాట్లు ఆడిన రఘువంశీ కూడా ఏడో ఓవర్లో నిష్క్రమించాడు. హార్దిక్ అతణ్ని వెనక్కి పంపాడు. ఆ దశలో రింకు (17), మనీష్ పాండే (19) ఇన్నింగ్స్‌ను నిలబెట్టే ప్రయత్నం చేశారు. కానీ వాళ్లు కూడా జట్టును ఆదుకోలేకపోయారు. ఎక్కువసేపేమీ నిలవలేకపోయారు. ఆరో వికెట్‌కు 29 పరుగులు జోడించిన ఈ జంట కొద్ది తేడాలో నిష్క్రమించింది. అశ్వని కుమార్.. ఒకే ఓవర్లో ఈ ఇద్దరినీ ఔట్ చేసి కోల్‌కతాను దెబ్బతీశాడు. ఆ జట్టు 11 ఓవర్లు ముగిసేసరికి 80/7తో నిలిచింది. రమణ్‌దీప్ సింగ్ (22) కాస్త బ్యాట్ ఝుళిపించడంతో కేకేఆర్ 116 పరుగులైనా చేయగలిగింది. రసెల్ (5) విఫలమయ్యాడు. అతణ్ని కూడా అశ్వనీనే వెనక్కి పంపాడు.

### కోల్‌కతా ఇన్నింగ్స్:

డికాక్ (సి) అశ్వని కుమార్ (బి) దీపక్ చాహర్ 1; నరైన్ (బి) బౌల్ట్ 0; రహానె (సి) తిలక్ వర్మ (బి) అశ్వని కుమార్ 11; రఘువంశీ (సి) నమన్ ధీర్ (బి) హార్దిక్ 26; వెంకటేశ్ అయ్యర్ (సి) రికిల్టన్ (బి) దీపక్ చాహర్ 3; రింకు సింగ్ (సి) నమన్ ధీర్ (బి) అశ్వని కుమార్ 17; మనీష్ పాండే (బి) అశ్వని కుమార్ 19; రసెల్ (బి) అశ్వని కుమార్ 5; రసెల్ (బి) అశ్వని కుమార్ 5; రమణ్‌దీప్ (సి) హార్దిక్ (బి) శాంట్నర్ 22; హర్షిత్ రాణా (సి) నమన్ ధీర్ (బి) పుతుర్ 4; స్పెన్సర్ జాన్సన్ నాటౌట్ 1; ఎక్స్‌ట్రాలు 7 మొత్తం: (16.2 ఓవర్లలో ఆలౌట్) 116; వికెట్ల పతనం: 1-1, 2-2, 3-25, 4-41, 5-45, 6-74, 7-80, 8-88, 9-99; బౌలింగ్: బౌల్ట్ 4-0-23-1; దీపక్ చాహర్ 2-0-19-2; అశ్వని కుమార్ 3-0-24-4; హార్దిక్ 2-0-10-1; విఘ్నేశ్ పుతుర్ 2-0-21-1; శాంట్నర్ 3.2-0-17-1

### ముంబయి ఇన్నింగ్స్:

రోహిత్ (సి) హర్షిత్ (బి) రసెల్ 13; ర్యాన్ రికిల్టన్ నాటౌట్ 62; విల్ జాక్స్ (సి) రహానె (బి) రసెల్ 16; సూర్యకుమార్ యాదవ్ నాటౌట్ 27; ఎక్స్‌ట్రాలు 3 మొత్తం: (12.5 ఓవర్లలో 2 వికెట్లకు) 121; వికెట్ల పతనం: 1-46, 2-91; బౌలింగ్: స్పెన్సర్ జాన్సన్ 2-0-14-0; హర్షిత్ రాణా 2-0-28-0; వరుణ్ చక్రవర్తి 3-0-12-0; రసెల్ 2.5-0-35-2; నరైన్ 3-0-32-0



# పటౌడీ ట్రోఫీకి రిటైర్మెంట్!

లండన్: పటౌడీ ట్రోఫీకి రిటైర్మెంట్ ఇవ్వాలని ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డు యోచిస్తోంది. ఇంగ్లాండ్, భారత్ మధ్య ఇంగ్లాండ్‌లో జరిగే టెస్టు సిరీస్ విజేతకు ఈ ట్రోఫీని ఇస్తుంటారు. జూన్-జులైలో జరిగే సిరీస్ నుంచే ఈసీబీ తన నిర్ణయాన్ని అమలు చేయనున్నట్లు తెలుస్తోంది. పటౌడీ ట్రోఫీని రిటైర్ చేయడానికి కచ్చితమైన కారణం తెలియదు. అయితే ఇకపై రెండు దేశాలకు చెందిన వేరే దిగ్గజాల పేరుతో ట్రోఫీ ఇచ్చే అవకాశముంది. ట్రోఫీ రిటైర్మెంట్‌కు సంబంధించిన పటౌడీ కుటుంబానికి సమాచారం అందినట్లు తెలుస్తోంది. భారత మాజీ కెప్టెన్ మన్సూర్ అలీ ఖాన్ పటౌడీ 1961 నుంచి 1975 వరకు 46 టెస్టులు ఆడారు. 2011లో కన్నుమూశారు. 1997 నుంచి ఇంగ్లాండ్‌లో భారత్, ఇంగ్లాండ్ మధ్య జరిగిన టెస్టు సిరీస్‌ను పటౌడీ పేరుతో పిలుస్తున్నారు.

అగ్రశ్రేణి టెన్నిస్ ఆటగాడు జకోవిచ్‌కు షాక్. మియామి ఓపెన్ ఫైనల్లో 19 ఏళ్ల జాకుబ్ మెన్సిక్ 7-6 (4), 7-6 (4)తో అతడిపై సంచలన విజయం సాధించాడు. 6



అడుగుల 4 అంగుళాల మెన్సిక్.. హోరాహోరీ పోరులో రెండు సెట్లనూ టైబ్రేక్‌లో గెలుచుకున్నాడు. అతడు పదునైన సర్వీసులతో అదరగొట్టాడు. 14 ఏస్‌లు కొట్టాడు. చెక్ రిపబ్లిక్‌కు చెందిన మెన్సిక్.. ప్రపంచ 54వ ర్యాంకు ఆటగాడిగా టోర్నమెంట్లో అడుగుపెట్టాడు. "చిన్నప్పటి నుంచి నువ్వంటే నాకు అభిమానం. నిన్ను (జకోవిచ్) చూసే టెన్నిస్ ఆడడం మొదలుపెట్టా" అని మ్యాచ్ అనంతరం మెన్సిక్ వ్యాఖ్యానించాడు.

# వెస్టిండీస్ టీ20 కెప్టెన్‌గా హోప్

వెస్టిండీస్ వన్డే జట్టు సారథి షై హోప్.. టీ20 జట్టుకూ కెప్టెన్‌గా నియమితుడయ్యాడు. ఆల్‌రౌండర్ రోమన్ పావెల్ నుంచి అతను బాధ్యతలు తీసుకోనున్నాడు. పావెల్ 2023 మే నుంచి విండీస్ టీ20 కెప్టెన్‌గా ఉన్నాడు. మరోవైపు జేసన్ హోల్డర్ తర్వాత నాలుగేళ్లుగా టెస్టు జట్టు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్న ఓపెనర్ క్రెయిగ్ బ్రాత్‌వైట్.. ఆ బాధ్యతల నుంచి తప్పుకొన్నాడు. జూన్-జులైలో సొంతగడ్డపై ఆస్ట్రేలియాతో విండీస్ టెస్టు సిరీస్ ఆడనుంది. ఆలోపు కొత్త కెప్టెన్‌ను ప్రకటించనున్నారు. "తాను బాధ్యతల నుంచి తప్పుకోవడానికి ముందే జట్టు సంధి దశను అధిగమించాలని బ్రాత్‌వైట్ కోరుకున్నాడు. అది పూర్తి కాగానే రాజీనామాను ప్రకటించాడు. స్వదేశంలో ఆస్ట్రేలియాతో సిరీస్‌కు కొత్త నాయకత్వం రావాలని అతను భావించాడు. 100 టెస్టుల మైలురాయికి రెండు మ్యాచ్‌ల దూరంలో ఉన్న బ్రాత్‌వైట్‌కు ఈ సిరీస్ ఎంతో ప్రత్యేకం. అదనపు బాధ్యతలు లేకుండా ఈ సిరీస్‌లో బ్యాటింగ్ మీద దృష్టిసారించాలనుకుంటున్నాడు. టెస్టు జట్టు ఎదుగులలో కీలక పాత్ర పోషించిన బ్రాత్‌వైట్‌కు కృతజ్ఞతలు. రాబోయే కొన్ని వారాల్లో కొత్త కెప్టెన్‌ను ప్రకటిస్తాం" అని వెస్టిండీస్ క్రికెట్ బోర్డు పేర్కొంది.



# మోకాలి సమస్య వల్లే ధోని అలా

ధోని బ్యాటింగ్ ఆర్డర్‌లో మరీ దిగువన వస్తుండడంపై విమర్శలు చెలరేగుతున్న నేపథ్యంలో చెన్నై సూపర్‌కింగ్స్ కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్ స్పందించాడు. మోకాలి సమస్య కారణంగా ధోని పూర్తిగా స్థాయిలో పరుగెత్తుతూ పది ఓవర్ల పాటు బ్యాటింగ్ చేయలేడని చెప్పాడు. మ్యాచ్ పరిస్థితి ఆధారంగా అతడు తన బ్యాటింగ్ స్థానాన్ని



నిర్ణయించుకుంటాడని ఫ్లెమింగ్ తెలిపాడు. గత వారం బెంగళూరుతో మ్యాచ్‌లో ధోని 9వ స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన సంగతి తెలిసిందే. ఆదివారం రాజస్థాన్ రాయల్స్‌తో పోరులో సీఎస్కేకు 25 బంతుల్లో 54 పరుగులు అవసరమైన స్థితిలో అతడు ఏడో స్థానంలో దిగాడు. కానీ 11 బంతుల్లో 16 పరుగులు మాత్రమే చేయగలిగాడు. చెన్నై ఆరు పరుగుల తేడాతో ఓడిపోయింది. "అతడి శరీరం, అతడి మోకాళ్లు ఒకప్పటిలా లేవు. బాగానే కదులుతున్నాడు కానీ.. పది ఓవర్ల పాటు పూర్తి స్థాయిలో పరుగెడుతూ బ్యాటింగ్ చేయలేడు. కాబట్టి తానేం ఇవ్వగలడో అతడే అంచనా వేసుకుంటాడు. ఈ రోజులా మ్యాచ్ సమతూకంలో ఉంటే కాస్త ముందు బ్యాటింగ్‌కు దిగుతాడు. ఇతర సమయాల్లో వేరే ఆటగాళ్లకు అవకాశమిస్తాడు. నేను నిరుడే చెప్పినట్లు.. అతడు మాకు చాలా విలువైన ఆటగాడు. అతడి వికెట్



కీపింగ్, నాయకత్వం మాకు అవసరం" అని ఆదివారం రాజస్థాన్‌తో మ్యాచ్ అనంతరం ఫ్లెమింగ్ అన్నాడు.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
TELTEL12273
అనునిత్యం ప్రజల పక్షం
తెలుగు దిన పత్రిక
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
మంగళవారం | వరంగల్
01-04-2025
www.telanganamuchatlu.in


# ఆ సమయంలో అవకాశాల కోసం ఎదురుచూశా!

మాతృభూమి కోరుకునే స్వేచ్ఛ కోసం అందాన్ని ఆయుధంగా ఉపయోగించుకునే కళ కూడా ఈ బిబ్బోజాన్‌కి తెలుసంటూ గతేడాది 'హీరామండీ' వెబ్‌సిరీస్‌తో సినీప్రియుల్ని ఆకర్షించింది అందాల తార అదితీ రావ్ హైదరీ. ప్రముఖ దర్శకనిర్మాత సంజయ్ లీలా భన్సాలీ రూపొందించిన ఈ సిరీస్‌తో ఎన్నో ప్రశంసలు దక్కించుకున్నప్పటికీ.. అవకాశాల్ని మాత్రం అందుకోలేపోయాని అంటోందామె. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న అదితి మాట్లాడుతూ.. "హీరామండీ'లో నా నటనకు, డ్యాన్స్‌కు ఎంతో మంది ఫిదా అయ్యారు. విమర్శకుల నుంచి కూడా ప్రశంసలు అందుకున్నా. కానీ నేను ఆశించిన పాత్రలు, అవకాశాలు రాలేదు. ఆ సమయంలో ఉత్తేజకరమైన కథల కోసం ఎదురుచూడాల్సి వచ్చింది. ఆ ఖాళీ సమయంలోనే పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నా" అని చెప్పకొచ్చింది. ప్రస్తుతం ఆమె అగ్రకథానాయకుడు చిరంజీవితో కలిసి ఓ సినిమా కోసం జోడీ కట్టినట్లు తెలుస్తోంది.



## సినీ పరిశ్రమకు పనికిరానన్నారు: దర్శకుడి

# మాటలను గుర్తుచేసుకున్న సుధా చంద్రన్

వెండితెర నాట్య మయూరిగా పేరుపొందిన నటి సుధా చంద్రన్ . చిన్న వయసులోనే కాలు కోల్పోవడం, ప్రమాదం తర్వాత సినిమాల్లోకి అడుగుపెట్టడం వంటి విషయాలపై ఆమె తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. కాలు కోల్పోయిన సమయంలో తండ్రి ఇచ్చిన మాటను గుర్తుచేసుకున్నారు. సినిమాల్లోకి అడుగుపెట్టిన తర్వాత హిందీ దర్శకుడు చేసిన వ్యాఖ్యలను తాను ఎప్పటికీ మర్చిపోలేనని తెలిపారు.

"తమిళనాడులోని వాయలూర్ మురగన్ మా కులదైవం. దేవాలయానికి వెళ్లి వస్తోన్న సమయంలో నాకు యాక్సిడెంట్ జరిగింది. ఆ ప్రమాదంలో నేను కాలు కోల్పోయాను. వైద్యులు ఎంతో ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోయింది. నేను మళ్లీ సాధారణంగా నడవలేనని చెప్పేశారు. అప్పుడు నేనింకా మైనర్‌నే. ఒక డ్యాన్సర్‌గా కాలు కోల్పోవడం నా



జీవితాన్ని ఎంతగానో కుంగదీసింది. ఆ సమయంలో నాన్న నాకెంతో సపోర్ట్ చేశారు. నాకు ఎప్పుడూ అండగా ఉంటానని మాటిచ్చారు. నా విజయాన్ని ఆయన చూశారు" సుధా చంద్రన్ తెలిపారు. 'మయూరి'తో నటిగా ఎంట్రీ ఇచ్చారు సుధా చంద్రన్. ఆమె జీవిత కథగా ఆ సినిమా రూపొంది విజయాన్ని అందుకుంది. సినిమాల్లోకి అడుగుపెట్టే సమయంలో చాలామంది నన్ను వద్దని వారించారు. "విద్యావంతుల కుటుంబానికి చెందిన నువ్వు సినిమాల్లోకి వెళ్లడం ఏంటి? అని ప్రశ్నించారు. 'మయూరి' విడుదలయ్యాక.. ఇది నీ కథ కాబట్టి పాత్రలో ఒదిగిపోయి నటించావు. వేరే సినిమాల్లో అయితే నువ్వు చేయలేవన్నారు. వారి మాటలను సవాలుగా తీసుకున్నా. ఎలాగైనా ఇండస్ట్రీలో రాణించాలని నిర్ణయించుకున్నా. సినిమాల్లో అవకాశాలు సరిగ్గా రాకపోవడంతో సీరియల్స్‌లో ప్రయత్నించా. ఒక హిందీ దర్శకుడు నన్ను చూసి.. 'ఈ పరిశ్రమకు నువ్వు అర్హురాలివి కాదు' అని అన్నారు. కట్ చేస్తే అదే వ్యక్తి చేతులమీదగా ఒక సీరియల్‌కు సంబంధించి నేను ఉత్తమ ప్రతి నాయకురాలిగా అవార్డు అందు కున్నా. కర్మ అనేది తప్పక ఉంటుంది. అది ఎప్పుడు ఏవిధంగా రిటర్న్ అవు తుందో చెప్పలేం అంతే" అని ఆమె వివరించారు. సుధాచంద్రన్ ప్రస్తుతం పలు ధారావాహికల కోసం వర్క్ చేస్తున్నారు.

# 6 నెలలు గడిచినా ఇంకా కోలుకోలేదు: రకుల్

గతేడాది అక్టోబర్‌లో నటి రకుల్ ప్రీత్ సింగ్ గాయపడిన విషయం తెలిసిందే. జిమ్‌లో వర్క్‌వుట్ చేస్తోన్న సమయంలో ఆమెకు గాయమైంది. 6 నెలలు గడిచినప్పటికీ దానినుంచి ఇంకా పూర్తిగా కోలుకోలేదని తాజాగా ఆమె చెప్పారు. గాయం తనకు ఎన్నో విషయాలు నేర్పిందన్నారు.

లాక్మే ఫ్యాషన్ వీక్‌లో పాల్గొన్న రకుల్ తన ఆరోగ్యం గురించి మాట్లాడారు. "జిమ్‌లో గాయం నాకో ఎదురుదెబ్బ. ఇప్పటికీ సరైన స్థితిలోకి రాలేదు. అప్పటికంటే కాస్త మెరుగు అయినప్పటికీ పూర్తిగా కోలుకోలేదు. చాలా విషయాల్లో జాగ్రత్తలు పాటిస్తున్నాను. అన్నీ మనం అనుకున్నట్లే జరుగుతాయని అనుకున్నా ఒక్కోసారి కొన్ని విషయాల్లో ఆచితూచి అడుగులు వేయడం మంచిది. గాయాన్ని నేను మొదట నిర్లక్ష్యం చేశాను. చికిత్స తీసుకోవాలని నిర్ణయించుకునే సమయానికే దాని తీవ్రత ఎక్కువైంది. గాయం నుంచి కోలుకోవాలంటే చాలా రోజులు పడుతుందని వారం రోజులకు అర్థమైంది. ధైర్యంగా దాన్నినుంచి కోలుకుంటున్నాను. నా వర్క్‌లో బిజీ అవుతున్నాను" అని చెప్పారు.

వ్యాయమం చేస్తూ 80 కేజీల బరువు ఎత్తే క్రమంలో రకుల్‌కు గాయమైంది. దీనిపై ఎన్నో సందర్భాల్లో ఆమె మాట్లాడారు. శరీరం ఇచ్చే సంకేతాలను పట్టించుకోవడం ఎంతో అవసరం అని తెలిపారు. ఇక సినిమాల విషయాకొస్తే.. ప్రస్తుతం ఆమె 'ఇండియన్ 3', 'దే దే ప్యార్ దే 2'లో నటిస్తున్నారు.



# దక్షిణాదిని చూసి బాలీవుడ్ నేర్చుకోవాలి: రిచా చద్దా

బాలీవుడ్‌లో మార్పులు రావాలంటూ హిందీ నటీనటులు చెబుతున్నారు. తాజాగా నటి రిచా చద్దా కూడా హిందీ చిత్ర పరిశ్రమ గురించి మాట్లాడారు. బీటౌన్‌లో కొత్త వారికి అవకాశాలు రావని అన్నారు. తాజాగా నిర్మాతగా మారిన ఈ నటి బీటౌన్‌పై తన అభిప్రాయాన్ని పంచుకున్నారు."నేను ఇండస్ట్రీకి వచ్చినప్పుడు అవకాశాల కోసం ఎన్నో ప్రయత్నాలు చేయాల్సి వచ్చేది. ఇప్పుడు సోషల్ మీడియా ఉంది. సులభంగా గుర్తింపు సొంతం చేసుకోవచ్చు. కానీ, బాలీవుడ్‌లో కొత్త హీరోయిన్‌లకు అవకాశాలు మాత్రం రావడం లేదు. అగ్ర దర్శక నిర్మాతలు కూడా మూస పద్ధతిలోనే హీరోయిన్‌లను ఎంపిక చేసుకుంటారు. ఇందులో మార్పు రావాలి. సినిమాలు తెరకెక్కించే విషయంలోనూ బాలీవుడ్ మారాలి. ఎవరైనా పెద్ద స్టార్ సినిమా ఫ్లాప్ అయినప్పుడు అందరూ జాగ్రత్త పడతారు. సినిమాల్లోని ఐటెమ్ సాంగ్, యాక్షన్ సన్నివేశాల విషయంలో జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఎప్పుడూ కొత్తగా ప్రయత్నిస్తే ఈ అవసరం ఉండదు కదా!. మనముందు ఇప్పటికే ఎన్నో ఉదాహరణలు ఉన్నాయి. వాటిని చూసి కూడా మారలేకపోతున్నాం. దక్షిణాది సినిమాలు ఆదరణను దక్కించుకుంటున్నాయి. వాళ్లు ప్రేక్షకులకు నచ్చేలా సినిమా తీయడంలో విజయం సాధించారు. వారిని చూసి మనం నేర్చుకోవచ్చు" అని అన్నారు.

కొన్ని రోజుల నుంచి బాలీవుడ్ నటీనటులు దక్షిణాది సినిమాలపై ప్రశంసలు కురిపిస్తున్నారు. హిందీ పరిశ్రమను వదిలి తెలుగు పరిశ్రమలో స్థిరపడాలని ఉందని అంటున్నారు. ప్రముఖ దర్శకుడు అనురాగ్ కశ్యప్ బాలీవుడ్‌ను వీడుతున్నట్లు ఇటీవల ప్రకటించారు.



# కుంభమేళా 'మోనాలిసా'తో సినిమా.. దర్శకుడు అరెస్ట్

ప్రయాగ్‌రాజ్ మహా కుంభమేళాలో పూసలు, రుద్రాక్ష మాలలు అమ్ముతూ ఇంటర్నెట్ సెన్సేషన్‌గా మారిన నిరుపేద యువతి మోనాలిసా భోంస్లే (16). సోషల్‌మీడియాలో ఆమెకు వచ్చిన పాపులారిటీని దృష్టిలోఉంచుకుని బాలీవుడ్ దర్శకుడు సనోజ్ మిశ్రా ఆమెకు సినిమా అవకాశం ఇచ్చిన విషయం తెలిసిందే. తాజా సమాచారం ప్రకారం.. సినిమాల్లో అవకాశం ఇస్తానని చెప్పి సనోజ్ తనని మోసం చేశారంటూ ఝాన్సీకి చెందిన ఒక యువతి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. దీంతో దిల్లీ పోలీసులు తాజాగా ఆయన్ని అదుపులోకి తీసుకున్నట్లు కథనాలు వెలువడుతున్నాయి.

టిక్‌టాక్, ఇన్‌స్టా వేదికగా 2020లో సనోజ్‌తో తనకు పరిచయం ఏర్పడిందని.. సినిమాల్లో అవకాశం ఇస్తానంటూ ఆయన తరచూ ఫోన్ కాల్స్ చేస్తుండేవాడని యువతి ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలుస్తోంది.



ఓసారి అతడు ఝాన్సీకి వచ్చి తనకు ఫోన్ చేశాడని చెప్పిన చోటుకు రాకుంటే చనిపోతానని బెదిరించాడని, చేసేది లేక కలవగా రిసార్ట్‌కు తీసుకువెళ్లి మత్తుమందు ఇచ్చి తనని వేధించాడని.. అసభ్య వీడియోలు చిత్రీకరించి బెదిరింపులకు పాల్పడ్డాడని వెల్లడించింది. ఆ వీడియోలు బయటపెడతానని బెదిరిస్తూ పలుమార్లు తనపై అత్యాచారం చేశాడని ఆమె తెలిపింది. సినిమాల్లో అవకాశం ఇస్తానని, పెళ్లి చేసుకుంటానని అసత్య ప్రమాణాలు చేశాడని ఆమె ఫిర్యాదులో పేర్కొంది. యువతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న దిల్లీ పోలీసులు ఆయన్ని అరెస్ట్ చేశారని ఆంగ్ల పత్రికల్లో వార్తలు వస్తున్నాయి.

మహా కుంభమేళా సమయంలో మోనాలిసా ఫేమస్ కావడంతో హిందీ చిత్ర దర్శకుడు సనోజ్ మిశ్రా తాను తీయబోయే తదుపరి చిత్రం 'ది డైరీ ఆఫ్ మణిపుర్'లో ఓ పాత్రకు ఆమెను ఎంపిక చేసుకున్నారు. మధ్యప్రదేశ్‌కు వెళ్లి ఆమె కుటుంబసభ్యుల అంగీకారం కూడా తీసుకొన్నారు. ఈ విషయంపై ఆ సమయంలో సనోజ్ మాట్లాడుతూ.. "ఇది ఓ ప్రేమకథ. భోంస్లే ప్రధాన పాత్రలో నటిస్తారు. ఆమెకు నటనలో శిక్షణ కోసం వర్క్‌షాపులు నిర్వహించి, ఏప్రిల్‌లో చిత్రీకరణ ప్రారంభిస్తాం" అని సనోజ్ తెలిపారు.

## నా కుమారుడిని బలిపశువును చేస్తున్నారు..

# 'ఎల్2' వివాదంపై పృథ్వీరాజ్ తల్లి

భారీ అంచనాల మధ్య విడుదలైన 'ఎల్2: ఎంపురాన్' వివాదాల్లో చిక్కుకున్న విషయం తెలిసిందే. ఇప్పటికే దీనిపై మోహన్‌లాల్ క్షమాపణలు చెప్పారు. తాజాగా దర్శకుడు పృథ్వీరాజ్ సుకుమారన్ తల్లి మల్లిక ఈ వివాదంపై స్పందించారు. తన కుమారుడు ఎవరినీ మోసం చేయలేదన్నారు. ఆవేదన వ్యక్తంచేస్తూ సోషల్ మీడియాలో సుదీర్ఘ పోస్ట్ పెట్టారు. దీనిపై మొదట స్పందించకూడదనుకున్నప్పటికీ తన కుమారుడిని కించపరిచేలా తప్పుడు కథనాలు చూసి బాధతో పోస్ట్ పెడుతున్నట్లు తెలిపారు.

"ఎల్2:ఎంపురాన్' తెర వెనక ఏం జరిగిందో నాకు పూర్తిగా తెలుసు. పృథ్వీరాజ్ సుకుమారన్‌ను అన్యాయంగా నిందిస్తున్నారు. తప్పడు కథనాలు రాస్తున్నారు. వాటిని చూసి ఓ తల్లిగా ఆవేదన చెందుతున్నా. మోహన్‌లాల్, చిత్ర నిర్మాతలు ఎవరూ తమను పృథ్వీరాజ్ మోసం చేశాడని చెప్పలేదు. మోహన్‌లాల్ నాకు ఎన్నో రోజులుగా తెలుసు. నా తమ్ముడితో సమానం. నా కుమారుడిని ఎన్నో సందర్భాల్లో ప్రశంసించాడు. ఇప్పడు ఆయనకు, నిర్మాతలకు తెలియకుండా కొందరు నా కుమారుడిని బలిపశువును చేయడానికి ప్రయత్నిస్తున్నారు. అతడు ఎవరినీ మోసం చేయలేదు.



Printed,Published and Owned by RAJESH BOLLEPAKA, Printed at Amulya Publications and Printers Graphics, H.No:2-19/1, Thatikayala, Dharmasagar, Hanmakonda, 506151 and Published at H.No:2-19/1, Thatikayala, Dharmasag Hanmakonda, 506151.Editor: BOLLEPAKA RAJESH. RNI:TELTEL/2013/ 88710. Contact: 9493669669. Email: telanganamuchatlu.in@gmail.com.Website : www.telanganamuchatlu.in